సూర్య
www.suryaa.com
ప్రజ్ఞ
suryaapragna71@gmail.com
బుధవారం 27 డిసెంబర్ 2023
పేజీలు 12

# కరెంట్ అఫైర్స్ 2023 ప్రత్యేక సంచిక












# రౌండప్-2023









ఏపీపీఎస్సీ,టీఎస్‌పీఎస్సీ, గ్రూప్–1, 2, జె.ఎల్ వంటి పోటీ పరీక్షలతోపాటు డీఎస్సీ, ఎస్.ఐ.ఆఫ్ పోలీస్, ఆర్.ఆర్.బి, ఎస్ఎస్‌సి, బ్యాంక్ తదితర పోటీ పరీక్షలలోనూ, ఎడ్‌సెట్, లా సెట్ వంటి ఎంట్రన్స్ పరీక్షలలో జనరల్ స్టడీస్‌లో 'కరెంట్ అఫైర్స్' అభ్యర్థి విజయావకాశాలను నిర్ణయించడంలో కీలకపాత్ర పోషిస్తాయి. 2023 సంవత్సరం ముఖ్య సంఘటనలను పోటీ పరీక్షల దృష్ట్యా రౌండప్ 2023 పేరుతో అందిస్తున్నాము.

- 53వ ప్రపంచ ఆర్థికవేదిక (వరల్డ్ ఎకనామిక్ ఫోరం) సదస్సు 2023 జనవరి 16 నుండి 20 వరకు స్విజర్లాండ్‌లోని దావోస్‌లో జరిగింది. "విచ్ఛిన్నమైన ప్రపంచానికి సహకారం" ఇతివృత్తంతో దీనిని నిర్వహించారు. భారత్ నుండి యువ పర్యావరణ వేత్తలు కరణ్ కుమార్, గాయత్రీరెడ్డి పాల్గొన్నారు.
- బ్రెజిల్ 39వ అధ్యక్షునిగా లూలా డిసిల్వా ఎన్నికయ్యారు.
- గోల్డెన్ గ్లోబ్ అవార్డులతో 'ది ఫాబెల్ మాన్స్' ఉత్తమ చిత్రంగా ఎంపికయింది.
- భూకంప ధాటికి తీవ్రంగా నష్టపోయిన తుర్కిమ్, సిరియాలకు భారతదేశం ఆపరేషన్ దోస్త్ పేరిట సహాయం అందించింది.
- పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని గిల్గిత్ బాల్టిస్థాన్ ప్రాంతంలో పాకిస్థాన్ ప్రభుత్వంపై వ్యతిరేకత పెరిగి తమ ప్రాంతాన్ని భారతదేశంలో కలపాలని డిమాండ్ చేస్తూ పౌరులు ఆందోళనలు చేపట్టారు.




- భారత్, నేపాల్ మధ్య శ్రీరామ్ – జానకి యాత్ర కోసం ఫిబ్రవరి 17న ఆధ్యాత్మిక పర్యాటక రైలును నడుపుతారు. సీతారాముల జన్మస్థానాలుగా భావిస్తున్న నేపాల్‌లోని జనక్‌పూర్, భారత్‌లోని అయోధ్యలను కలుపుతూ ఈ రైలును నడుపుతారు.
- అమెరికాలోని న్యూఆర్లిక్‌లో జరిగిన విశ్వసుందరి పోటీలలో అమెరికాకు చెందిన ఆర్.బోనీ గ్యాబ్రియేల్ కిరీటం గెలుచుకున్నారు. ఈ పోటీలలో భారత సుందరి దివితారాయ్ పదహారవ స్థానంలో నిలిచింది.
- భారతదేశంతో మూడు యుద్ధాలు చేసిన తర్వాత తాము గుణపాఠం నేర్చుకున్నామని, భారత్‌తో కాశ్మీర్ సహాఅన్ని అంశాలపై చర్చలు జరపాలని కోరుకుంటున్నామని పాకిస్థాన్ ప్రధాన మంత్రి షెషబాద్ షరీఫ్ పేర్కొన్నారు. తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్న ప్రస్తుత సమయంలో భారత్ నుంచి స్నేహ హస్తం కోసం పాకిస్థాన్ ఎదురుచూస్తోంది.
- ప్రపంచంలో అత్యంత వృద్ధురాలిగా రికార్డు సృష్టించిన ఫ్రాన్స్‌కు చెందిన లూసిల్ రాండన్ మరణించారు. ఆమె వయస్సు 118 సంవత్సరాలు. ఈమె మరణంతో అమెరికాకు చెందిన 115 సంవత్సరాల మారియా బ్రన్యాస్ మోరేరా ప్రపం చంలో అత్యంత వృద్ధురాలిగా ఉన్నారు.
- జనాభాలో చైనాను అధిగమించి భారతదేశం నెంబర్‌వన్‌గా నిలిచినట్లు వరల్డ్ పాపులేషన్ రివ్యూ నివేదికలో పేర్కొంది. వరల్డ్ పాపులేషన్ అంచనా ప్రకారం 2022 డిసెంబర్‌కు భారత జనాభా 141.7 కోట్లు. జనవరి 18 2023 నాటికి ఈ సంఖ్య 142.3 కోట్లకు చేరినట్లు అంచనా (ప్రస్తుత చైనా జనాభా 141.18 కోట్లుగా అంచనా) చైనాలో జననాల రేటు తగ్గడం, కరోనా వల్ల అధిక మరణాలు సంభవించడం, వయోవృద్ధులు పెరగడం తదితర అనేక కారణాల వల్ల జనాభా తగ్గినట్లు అంచనా.
- అమెరికాలోని భారత సంతతి మహిళ అరుణా మిల్లర్ మేరీ లాండ్ రాష్ట్రాలకు లెఫ్టినెంట్ గవర్నర్‌గా ఎంపికయ్యారు.
- అంటార్కిటికాలో లూ ఐ ప్రాంతంలో 7.6 కిలోల బరువు గల ఉల్కను కనుగొన్నారు.
- న్యూజిలాండ్ కొత్త ప్రధానిగా క్రిస్ హిప్‌కిన్స్ బాధ్యతలు స్వీకరించనున్నారు.
- ఆస్కార్ తర్వాత అత్యంత ప్రతిష్టాత్మకమైన అవార్డుగా భావించే గోల్డెన్ గ్లోబ్ అవార్డు 'నాటు నాటు' పాటను వరించింది. దీంతో పాటుగా క్రిటిక్ ఛాయిస్ అవార్డ్స్‌లో భాగంగా బెస్ట్ ఫారిన్ లాంగ్వేజ్ ఫిల్మ్, బెస్ట్ సాంగ్ అవార్డులను కూడా గెలుచుకుంది.
- దక్షిణాఫ్రికాలోని డర్బన్ వేదికగా 15వ బ్రిక్స్ సమావేశాలు ఆగస్టులో జరుగనున్నాయి. ఈ మేరకు రష్యా విదేశాంగ మంత్రి సెర్జీ లవ్‌రోవ్ ప్రకటించారు
- బ్రిటన్‌లో పెరుగుతున్న ద్రవ్యోల్బణానికి వ్యతిరే కంగా, తమ వేతనాలు పెంచాలని, పని పరిస్థితు లు మెరుగుపర్చాలని డిమాండ్ చేస్తూ పలు రంగాలకు చెందిన కార్మికులు దశాబ్ద కాలంలోనే అతి పెద్దసమ్మె చేపట్టారు. దాదాపు 5 లక్షల మందికి పైగా విద్య, రవాణా, పౌరసేవలు, తదితర రంగాలకు చెందిన కార్మికులు వాకౌట్ చేయడంతో బ్రిటన్ వ్యాప్తంగా పాఠశాలల మూతపడ్డాయి. రైలు సర్వీసులు ఆగిపోయాయి. ప్రభుత్వ కార్యాలయాలు ఖాళీగా దర్శనమిచ్చాయి. 2011 నవంబర్ 30న జరిగిన పెన్షనర్ల సమ్మె తర్వాత ఇంత పెద్దఎత్తున సమ్మె జరగడం ఇదే మొదటిసారి.
- కరెన్సీ నోటుపై దివంగత క్వీన్ ఎలిజబెత్–2 ఫొటోను తొలగించి కొత్తవి ముద్రించాలని ఆస్ట్రేలియా నిర్ణయించింది.
- థాయ్‌లాండ్‌లో తీవ్ర వాయు కాలుష్యం వల్ల ప్రజలు ఇళ్లలోనే ఉండాలని, బయటకు వెళ్ల వద్దని ఆ దేశం సూచించింది. బ్యాంకాక్‌లో పీఎం2.5 సాంద్రత క్యూబిక్ మీటరుకు 70.5 మైక్రోగ్రాములుగా ఉంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ సిఫార్సు చేసిన స్థాయి కంటే ఇది 14 రెట్లు ఎక్కువగా ఉంది.
- ధనవంతులు అత్యంత రహస్యంగా, విలాసవంతంగా ప్రయాణించేందుకు ప్రపంచంలోనే తొలి 3డీ ఓడ పెగాసస్ రూపుదిద్దుకోనున్నది.
- విమానయాన చరిత్రలో విప్లవం సృష్టించిన బోయింగ్ 747విమానాల తయారీని నిలిపి వేశారు. చివరి బోయింగ్ విమానాన్ని అట్లాస్ ఎయిర్‌లైన్స్ కొనుగోలు చేసింది.
- సౌర కుటుంబంలో పెద్దదైన బృహస్పతి (గురు గ్రహం) చుట్టూ మరో12 ఉపగ్రహాలున్నట్లు శాస్త్రవేత్తలు కనిపెట్టారు.దీనితో గురువు ఉపగ్రహాల సంఖ్య 92కు పెరిగింది. సౌరమండలంలో అత్యధిక ఉపగ్రహాలున్న గ్రహంగా శని (83)వ స్థానాన్ని, గురుగ్రహం (92)వ స్థానాన్ని క్రమించింది.
- అమెరికా–చైనా దేశాల మధ్య స్పై బెలూన్ వివాదం నెలకొంది. అట్లాంటిక్ సముద్రంలో ఆ బెలూన్‌ను అమెరికా పేల్చేసింది. బెలూన్ సాయంతో పలు దేశాలపై చైనా గూఢచర్యం చేసినట్లు అమెరికా ఆరోపిస్తోంది. ఐదు ఖండాల్లో దాదాపు 40 దేశాల సైనిక స్థావరాలపై చైనా నిఘా పెట్టినట్లు అమెరికన్ అధికారి ఒకరు వెల్లడించారు.
- అమెరికాలో భారత సంతతికి చెందిన బాలిక నటాషా పెరియనాయగం (13) ప్రపంచంలోనే అత్యంత తెలివైన విద్యార్థుల జాబితాలో వరుసగా రెండో ఏడాది చోటు దక్కించుకున్నది.
- భారత దేశ జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో భేటీ అయ్యారు.
- గర్భనిరోధకాలపై ఆఫ్ఘనిస్తాన్‌లోని తాలిబాన్ ప్రభుత్వం నిషేధం విధించింది. మెడికల్ షాపుల్లో విస్తృతంగా సోదాలు జరుపుతున్నది.
- సుమేరియన్ నాగరికతలో ఆహారపదార్థాలను చల్లగా ఉంచే చద్దిపెట్టె(నేటి రిఫ్రిజిరేటర్ లాంటి వస్తువు) శిథిలాలను నాటి ఆహారపదార్థాల అవశేషాలతో సహా పురావస్తు శాస్త్రవేత్తలు గుర్తించారు.
- ఒడిసాకు చెందిన ప్రముఖ భాషావేత్త, జానపద రచయిత మహేంద్ర కుమార్ మిశ్రాను ప్రతిష్మాత్మక యునెస్కో అంతర్జాతీయ మాతృభాష అవార్డు–2023కు నామినేట్ చేశారు.
- అరుణాచల్‌ప్రదేశ్‌ను భారత్‌లో అంతర్భాగంగా గుర్తించాలంటూ గురువారం అమెరికా సెనేట్‌లో ఒక ద్వైపాక్షిక తీర్మానాన్ని ప్రవేశపెట్టారు.
- ఇండియన్ అమెరికన్ అజయ్ బంగాను ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడిగా అమెరికా తరఫున ప్రతిపాదిస్తున్నట్టు ఆ దేశ అధ్యక్షుడు జో బైడెన్ ప్రకటించారు.
- దక్షిణ కొరియాలో 2022 సంవత్సరానికి మహిళల్లో సంతాన ఉత్పత్తి రేటు సగటున 0.78కు పడిపోయినట్లు ఆ దేశ జాతీయ గణాంకాల శాఖ తెలిపింది. అంతకుముందు ఏడాది ఆ రేటు 0.81 శాతంగా ఉండేది.దక్షిణ కొరియాతో పాటు అనేక ఆసియా దేశాల్లోనూ సంతానోత్పత్తి రేటు పడిపోతోంది. ఈ జాబితాలో జపాన్, చైనా దేశాలు కూడా ఉన్నాయి.
- ఇటలీలోని వెనిస్ నగరం దాదాపు 150 కాలువలు నీరు లేక ఎండిపోయాయి. దీంతో పడవలు, వాటర్ టాక్సీలు, ముఖ్యంగా అంబులెన్స్ బోట్ల రాకపోకలు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి.
- అమెరికా అధ్యక్షుడు బైడెన్ ఉక్రెయిన్‌లో పర్యటించారు. ఉక్రెయిన్‌అధ్యక్షుడు జెలెన్ స్కీతో సమావేశమై తమ మద్దతు ప్రకటించారు.
- 2022 ఫిబ్రవరి 24నసైనిక చర్య పేరుతో ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధం ప్రారంభించి ఏడాది పూర్తైంది.ఈ యుద్ధంలో ఇరుదేశాలు లక్షలాది మందిని కోల్పోయాయి. వేల సంఖ్యలో ఇండ్లు, భవనాలు నేలమట్ట మయ్యాయి.




- పోలెండ్‌లో ఆది మానవుల కాలం నాటి ఆయుధాలు బయట పడ్డాయి. ఓజ్‌సీవ్ జాతీయ పార్కులోని ఓ గుహలో ఈ ఆయుధాలు వెలుగుచూశాయి.
- ఉజ్బెకిస్తాన్‌లో ఇటీవల దగ్గు మందు వల్ల పిల్లలు మృతిచెందారు. ఆ దగ్గు మందు ఢిల్లీలోని మారియన్ బయోటెక్ సంస్థలో తయారైంది. ఆ కేసులో నోయిడా పోలీసులు ముగ్గుర్ని అదుపులోకి తీసుకున్నారు.
- భారత ప్రజాస్వామ్య వ్యవస్థపై దాడి జరుగుతోందని కేంబ్రిడ్జి యూనివర్సిటీలో ఉపన్యసించిన కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ ఆందోళన వ్యక్తం చేశారు.
- ఒకవైపు హిజాబ్‌కు వ్యతిరేకంగా ఉధృతంగా ఆందోళనలు జరుగుతున్న ఇరాన్‌లో చదువుకుంటున్న అమ్మాయిలు 900 మంది పై విషప్రయోగం జరిగింది. అమ్మాయిలు విద్యకు దూరం కావాలనే చాందసవాద ఆలోచనలతోనే ఈ దాడులు జరుగుతున్నట్టు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.
- ఉత్తర కొరియా అధ్యక్షుడు కిమ్ జోంగ్ ఉన్ మరో కఠిన ఆదేశాలు ఇచ్చారు. దేశంలోని పిల్లలు హాలీవుడ్, ఇతర విదేశీ సినిమాలు చూస్తూ పట్టుబడితే ఐదేండ్ల జైలు శిక్ష వేస్తారు.
- పాకిస్థాన్ మాజీ అధ్యక్షుడు పర్వేజ్ ముషారఫ్ (79) కన్నుమూశారు. గత కొంతకాలంగా అమైలాయిడోసిస్‌తో బాధపడుతున్న ఆయన దుబాయ్‌లోని అమెరికన్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. దేశ విభజనకు ముందు 1943,ఆగస్టు 11న ఢిల్లీలో జన్మించిన ముషారఫ్.. విభజన అనంతరం కుటుంబంతో కరాచీ వెళ్లారు.



- కరోనా వైరస్‌ను చైనా ఉద్దేశపూర్వకంగానే లీక్ చేసిం దని ఆ దేశ వైరాలజిస్ట్, ప్రజా వేగు లీ–మెంగ్ యాన్ పునరుద్ఘాటించారు.
- నేపాల్ నూతన అధ్యక్షునిగా నేపాలీ కాంగ్రెస్‌కు చెందిన రామచంద్ర పౌడెల్ ఎన్నికయ్యారు.




- మలేసియా మాజీ ప్రధానమంత్రి ముహిద్దీన్ యాసీన్ అవినీతి ఆరోపణలపై అరెస్టయ్యారు.
- పురుష ఎలుక శుక్ర కణాలను సేకరించిన శాస్త్రవేత్తలు వాటిని అండంగా మార్చారు. ఆ అండాన్ని మరో పురుష ఎలుక శుక్రకణంతో ఫలదీకరణ చెందించి ఓ ఎలుకకు ప్రాణం పోశారు. స్త్రీ అండంతో సంబంధం లేకుండా కేవలం పురుష కణాలనే అండాలుగా మార్చి మరొకరికి జన్మనివ్వొచ్చని నిరూపించారు జపాన్ శాస్త్రవేత్తలు.
- ప్రపంచంలోనే బెస్ట్ ఫుడ్ జాబితాలో వడాపావ్‌కు గుర్తింపు లభించింది.
- ప్రస్తుతం పెరుగుతున్న రీతిలోనే సముద్ర మట్టాలు పెరిగితే 2100 నాటికి చెన్నై, కోల్‌కతా నగరాలు నీట మునుగుతాయని అమెరికాకు చెందిన జాతీయ వాతావరణ సంస్త హెచ్చరించింది.
- చైనా కొత్త ప్రధానిగా లీ కుయాంగ్ నియమితులయ్యారు. ఆయన పేరును జీ జిన్‌పింత్ ప్రతిపాదించారు. దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయనున్నట్లు కుయాంగ్ తెలిపారు.
- వరుసగా మూడోసారి చైనా అధ్యక్షుడిగా జీ జిన్‌పింగ్ (69) బాధ్యతలు చేపట్టారు. జిన్‌పింగ్ సారథ్యానికి చైనా పార్లమెంట్ శుక్రవారం ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది.
- ఈజిప్ట్‌లో పురావస్తు శాస్త్రవేత్తలు 2000 ఏండ్ల నాటి సింహిక విగ్రహాన్ని కనుగొన్నారు. దక్షిణ ఈజిప్ట్‌లోని క్వెనా ప్రావిన్స్‌కు చెందిన దెనెంద్ర ఆలయ ప్రాంగణంలో జరిపిన తవ్వకాల్లో దీనిని కనుగొన్నారు.
- ఇండో అమెరికన్ అరుణ్ సుబ్రమణియన్.. న్యూయార్క్ సదరన్ డిస్ట్రిక్ జడ్జిగా బాధ్యతలు చేపట్టనున్నారు.
- అమెరికాలో డిస్ట్రిక్ట్ జడ్జిగా ఇండో అమెరికన్ మహిళ తేజల్ మెహతా నియమితులయ్యారు.
- పాకిస్థాన్‌లోని లాహోర్, చైనాలోని హొటన్ నగరాలు అత్యంత కాలుష్య నగరాల్లో మొదటి రెండు స్థానాల్లో నిలిచాయి. స్విట్జర్లాండ్‌కు చెందిన ఐక్యూ ఎయిర్ అనే సంస్థ ఈ ర్యాంకులను వెల్లడించింది. రాజస్థాన్‌లోని భివాడి మూడో స్థానంలో, ఢిల్లీ నాలుగో స్థానంలో ఉన్నాయి.
- భారత్, చైనా మధ్య ఉన్న మెక్‌మోహన్ లైన్‌ను అంతర్జాతీయ సరిహద్దుగా భావిస్తున్నట్లు అమెరికా తెలిపింది.అరుణాచల్‌ప్రదేశ్ ఇండియన్ భూభాగంలోనే ఉన్నట్లు పేర్కొన్నది.
- నేపాల్ నూతన అధ్యక్షుడిగా నేపాలీ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రామ్‌చంద్ర పౌడెల్ ప్రమాణ స్వీకారం చేశారు. ఉపాధ్యక్షునిగా భారత సంతతికి చెందిన రాం సహాయ్ ప్రసాద్ యాదవ్ ఎన్నికయ్యారు.
- రష్యా అధ్యక్షుడు పుతిన్‌కు అంతర్జాతీయ న్యాయ స్థానం అరెస్ట్ వారెంట్ జారీ చేసింది.
- యూరోపియన్ సౌత్ అబ్జర్వే టరీకి చెందిన శాస్త్రవే త్తలు వీ883 ఓరియోనిస్ అనే నక్షత్రం చుట్టు గ్రహం ఏర్పడే డిస్క్‌పై అధ్యయనం చేసి సూర్యుడి ఏర్పాటుకు ముందే, బిలియన్‌ల సంవత్సరాల క్రితమే గ్రహ వ్యవస్థల్లోనీరు ఉందని అంచనా వేశారు.
- ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ "స్నెయిల్ బ్రూక్" అనే పేరుతో ఒక పట్టణాన్ని ఏర్పాటు చేస్తున్నాడు.


# అంతర్జాతీయం రౌండప్ 2023



- 95వ ఆస్కార్ అవార్డుల వేడుకల్లో అత్యధికంగా ఎవ్రీథింగ్ ఎవ్రీవేర్ ఆల్ ఎట్ వన్స్ చిత్రానికి ఉత్తమ చిత్రంతో పాటు ఏడు అవార్డులు వచ్చాయి.
- ప్రపంచ కుబేరుడు, ట్విట్టర్ సీఈవో ఎలాన్ మస్క్ ప్రముఖ మైక్రోబ్లాగింగ్ సైట్ ట్విట్టర్ లో అత్యధిక మంది ఫాలోవర్లు కలిగిన వ్యక్తిగా చరిత్ర సృష్టించారు. ట్విట్టర్‌లో మస్క్‌కు 133 మిలియన్ల మంది ఫాలోవర్స్ ఉన్నారు.
- వార్షిక పాస్‌పోర్ట్ ఇండెక్స్‌లో మొత్తం 199 దేశాల జాబితాలో గత సంవత్సరం 138వ స్థానంలో ఉన్న భారతదేశం ఈసంవత్సరం 144వ స్థానంలో నిలిచింది.
- ఏప్రిల్ నెలకు గాను ఐక్య రాజ్య సమితి భద్రతా మండలి (యూఎన్ఎస్‌సీ) అధ్యక్ష బాధ్యతలను రష్యా చేపట్టింది.
- చాట్ జీపీటీని ఇటలీ నిషేధించింది.
- అరుణాచల్‌ప్రదేశ్‌ను టిబెట్‌లో దక్షిణ భాగమని చెబుతున్న చైనా, దాన్ని జాంగ్‌నామ్‌గా పేర్కొంటూ అక్కడి 11 ప్రాంతాల పేర్లను మార్చింది. చైనా కేబినెట్ జారీ చేసినభౌగోళిక పేర్లపై చైనా పౌర వ్యవహారాల మంత్రిత్వశాఖ చైనీస్, టిబెటన్, పిన్యిన్ అక్షరాలతో ప్రామాణిక పేర్లను విడుదల చేసింది. ఐతే అరుణాచల్‌ప్రదేశ్ భారతదేశంలో అంతర్భాగమని అమెరికా పేర్కొంది.
- ట్విటర్‌లో నీలిరంగులో ఉండే పిట్ట బొమ్మ స్థానంలో క్రిప్టో కరెన్సీ అయిన 'డోజీ కాయిన్' కు సంబంధించిన 'డోజీ' మీమ్ ను ట్విట్టర్ లోగోగా మార్చారు. ఐతే సీఈవో ఎలాన్ మస్క్ మూడురోజుల్లో 'డోజీ' స్థానంలోకి పిట్టనే తిరిగి తీసుకొచ్చారు. జపాన్‌కు చెందిన షిబా ఇను అనే జాతి కుక్కనే డోజీ అంటారు.
- నాటో సైనిక కూటమిలో 31వ సభ్య దేశంగా ఫిన్లాండ్ చేరింది.
- 2024 నవంబర్‌లో ఆర్టెమిస్-2 లూనార్ రాకెట్ ద్వారా చంద్రుడి మీదకు నాసా మళ్లీ వ్యోమగాముల్ని పంపనున్నది. రీడ్ వైజ్‌మాన్, విక్టర్ గ్లోవర్, క్రిస్టినా కోచ్, జెర్మీ హాన్‌సెన్‌లు చంద్రుడిపైకి వెళ్లనున్నారు.
- మే 6వ తేదీన బ్రిటన్ రాజుగా ఛార్లెస్-3 పట్టాభిషేకం జరగనుంది.
- మలేషియా లోఉరి శిక్షను రద్దుకు పార్లమెంట్ ఆమోదం తెలిపింది.
- టిబెట్ బౌద్ధమత గురువు, ఆధ్యాత్మికవేత్త దలైలామా ఓ బాలుడిని ముద్దు పెట్టుకోవడం వివాదాస్పదంగా మారింది. దీంతో ఆయన ఆ బాలుడికి, అతని కుటుంబసభ్యులకు క్షమాపణ తెలియజేశారు.
- బాలీవుడ్ సూపర్‌స్టార్ షారుఖ్ ఖాన్ ప్రతిష్టాత్మక టైమ్ మ్యాగజైన్ టాప్-100 అత్యంత ప్రభావశీలుర జాబితాలో అగ్రస్థానంలో నిలిచారు.
- Asteroid 2012 KY3 భూమికి సమీపంగా వెళ్లింది. ఆ గ్రహశకలాన్ని ప్లానెట్ కిల్లర్‌గా పిలుస్తున్నారు.
- ఇండో అమెరికన్ ప్రఖ్యాత గణిత, సంఖ్యా శాస్త్రవేత్త కల్యాంపూడి రాధాకృష్ణరావు (సీఆర్‌రావు) గణిత నోబెల్ పురస్కారానికి ఎంపికయ్యారు.
- ఎలన్ మస్క్ నేతృత్వంలోని స్పేస్ ఎక్స్ సంస్థ ప్రయోగించిన అతిపెద్ద రాకెట్ ప్రయోగం విఫలమైంది. ప్రపంచంలోనే అతి పెద్ద రాకెట్ 'స్టార్‌షిప్' ఆకాశంలోకి దూసుకెళ్లిన కొన్ని నిమిషాలకే గాలిలోనే పేలిపోయింది.
- ఆస్ట్రేలియా టిక్ టాక్‌పై నిషేధం విధించింది.
- అంతర్యుద్ధంతో అట్టుడుకుతున్న సుడాన్ దేశం నుంచి భారతీయుల తరలింపు ప్రక్రియను కేంద్ర ప్రభుత్వం 'ఆపరేషన్ కావేరి' పేరుతో చేపట్టింది.
- ప్రముఖ టిబెటన్ ఆధ్యాత్మిక గురువు దలైలామా వ్యక్తిగతంగా రామన్ మెగసెసె అవార్డు అందుకున్నారు. ఈ అవార్డును ఆయనకు 1959లో ప్రకటించారు.
- షాంఘై కోఆపరేషన్ ఆర్గనైజేషన్ మీటింగ్ ఢిల్లీలో జరిగింది. ఆ సమావేశంలో రష్యా రక్షణ మంత్రి సెర్గీ షోయిగు, చైనా రక్షణ మంత్రి లీ షాంగ్‌పూ ప్రాంతీయ భద్రత అంశంపై చర్చించారు. భారత రక్షణ మంత్రి రాజ్‌నాథ్ ఉగ్రవాదంపై కలిసి కట్టుగా పోరాడాలన్నారు.
- వరల్డ్ బ్యాంక్ ప్రెసిడెంట్‌గా భారత సంతతికి చెందిన అజయ్ బంగా నియమితులయ్యారు. అజయ్ బంగా వరల్డ్ బ్యాంక్ ప్రెసిడెంట్‌గా ఈ ఏడాది జూన్ 2వ తేదీన బాధ్యతలు స్వీకరించనున్నారు. ఈ పదవిలో ఆయన ఐదేళ్ల పాటు కొనసాగుతారు.
- ఆర్గనైజేషన్ ఆఫ్ ది పెట్రోలియం ఎక్స్‌పోర్టింగ్ కంట్రీస్ (ఒపెక్) నుంచి చమురు దిగుమతులను భారత్ భారీగా తగ్గించేసింది. 2022 ఏప్రిల్‌లో భారత్ దిగుమతి చేసుకున్న మొత్తం చమురులో ఒపెక్ దేశాల వాటా 72 శాతం ఉండగా, ఈ ఏప్రిల్‌లో అది 46 శాతానికి పడిపోయినట్టు చమురు ఎగుమతులు, దిగుమతులను లెక్కగట్టే వొర్టెక్సా సంస్థ పేర్కొన్నది.



- అవినీతి కేసులో పాకిస్థాన్ మాజీ ప్రధాని, పీటీఐ చీఫ్ ఇమ్రాన్ ఖాన్ అరెస్టైనారు.
- ముగ్గురి డీఎన్ఏతో శిశువు జన్మించిన అరుదైన ఘటన లండన్‌లో జరిగింది. శిశువు తల్లి దండ్రులతో పాటు ఓ మహిళా దాత డీఎన్ఏతో నూతన పద్ధతిలో లండన్‌లోని ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీకి చెందిన ప్రత్యుత్పత్తి జన్యుశాస్త్ర ప్రొఫెసర్ డగన్ వెల్ ఈ ప్రయోగాన్ని నిర్వహించారు.
- జీ7 దేశాల శిఖరాగ్ర సదస్సు మే 20న జపాన్‌లోని హిరోషిమాలో ప్రారంభమైంది. కరోనా మహమ్మారి, ఉక్రెయిన్ యుద్ధం ప్రభావంతో అప్పుల్లో కూరుకున్న దేశాలకు ఆర్థిక సాయమందిస్తామని జీ7 కూటమి దేశాధినేతలు ప్రకటించారు.
- జపాన్‌లోని హిరోషిమా పట్టణంలో జాతిపిత మహాత్మ గాంధీ విగ్రహాన్ని భారత ప్రధానమంత్రి మోడీ ఆవిష్కరించారు. జీ7 సదస్సులో పాల్గొనేందుకు జపాన్‌కు వెళ్లిన ప్రధాని మోడీ మహాత్మా గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించారు.
- ప్రపంచంలోనే అత్యంత ఎత్తయిన ఎవరెస్ట్ శిఖరాన్ని నేపాల్‌కు చెందిన 53 ఏళ్ల షెర్పా కామి రీటా 27వ సారి అధిరోహించాడు.
- ప్రధాని మోడీ ప్రపంచ నాయకత్వాన్ని గుర్తించి ఫిజీ-కంపానియన్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ ఫిజీ-అత్యున్నత గౌరవాన్ని ఫిజీ ప్రధాని సితివేణి రబుకా ప్రదానం చేశారు. ఫిజియేతరులు అతి కొద్దిమంది మాత్రమే ఈ పురస్కరాన్ని అందుకోవడం విశేషం. కాగా.. వారిలో ప్రధాని మోడీ ఉన్నారు.
- పసిఫిక్ ద్వీప దేశాల ఐక్యతకు, గ్లోబల్ సౌత్ అభివృద్ధికి భారత నాయకత్వం వహించినందుకు గాను పాపువా న్యూ గినియా పిఎం మోడీకి అత్యున్నత పురస్కారం లోగోహు ను ప్రదానం చేసింది. చాలా తక్కువ మంది ఈ అవార్డును అందుకున్నారు. వారిలో బిల్ క్లింటన్, ప్రధాని మోడీ లాంటి వారున్నారు.
- పాపువా న్యూ గినియాలో ప్రధాని నరేంద్ర మోదీ టోక్ పిసిన్ భాషలో తమిళ క్లాసిక్ 'తిరుక్కురల్'ను విడుదల చేశారు. టోక్ పిసిన్ భాషలో తిరుక్కురల్ పుస్తకాన్ని విడుదల చేసిన ఘనత పీఎం జేమ్స్ మరాపేకు దక్కిందని పీఎం నరేంద్ర మోదీ తెలిపారు.
- చైనా సొంతంగా నిర్మించిన ప్రయాణికుల విమానం సీ919, తొలిసారి ప్రయాణించింది.
- మౌంట్ ఎవరెస్టు ఎక్కిన అంధుడిగా రాఫా జేమి రికార్డు నెలకొల్పాడు.
- కామి రిటా షెర్పా 28వ సారి మౌంట్ ఎవరెస్టును అధిరోహించారు. గతంలో పసాంగ్ దవా నెలకొల్పిన రికార్డును కామి రిటా అధిగమించాడు.
- లాంగ్ మార్చ్-2ఎఫ్ రాకెట్ ద్వారా మానవ సహిత షెన్‌జౌ-16 వ్యోమనౌకను చైనా విజయవంతంగా ప్రయోగించింది.
- టర్కీ దేశాధ్యక్ష ఎన్నికల్లో వరుసగా మూడోసారి ఎర్డోగాన్ ఎన్నికయ్యారు. రెండు దశాబ్దాలుగా పాలకుడిగా కొనసాగుతున్న ఎర్డోగాన్ తాజాగా జరిగిన ఎన్నికల్లో 52 శాతం ఓట్లు సాధిం చినట్లు ప్రభుత్వ వార్తా సంస్థ అనడోలు న్యూస్ ఏజెన్సీ ప్రకటించింది.
- నూతన పార్లమెంటు భవనంలో ఏర్పాటు చేసిన 'అఖండ భారత్' చిత్రంపై నేపాల్‌లో అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. ప్రజాస్వామ్యానికి నమూ నాగా చెప్పుకునే భారత్ నేపాల్ భూభాగాలను మ్యాప్‌లో పొందుపర్చడం సరైనది కాదని నేపాల్ మాజీ ప్రధాని కేపీ శర్మ ఓలి విమర్శించారు.
- సూర్యుడికి చేరువైన పార్కర్ సోలార్ ప్రోబ్ స్పేస్‌క్రాఫ్ట్‌ను వినియోగించి సౌర తుఫాన్‌లపై నాసా ప్రత్యేక అధ్యయనం చేస్తున్నది.
- ఐక్యరాజ్య సమితిలోని భద్రతా మండలిలో తాత్కాలిక సభ్య దేశాలుగా (రెండేండ్ల కాలపరిమితికి గాను) అల్జీరియా, గయానా, సియెర్రా లియోన్, స్లొవేనియా, దక్షిణ కొరియా ఎన్నికయ్యాయి.
- చంద్రునిపై నీటి జాడలు, శాశ్వతంగా నీడ, చీకటి ఉన్న ప్రదేశాలను అన్వేషించటానికి ఇండియా, జపాన్‌లు సంయుక్తంగా లూపెక్స్ మిషన్‌ను చేపట్టాయి.
- ప్రపంచంలో ఫ్రెండ్లీగా ఉండే నగరాల జాబితాలో కెనడాలోని టొరంటో, ఆస్ట్రేలియాలోని సిడ్నీ లు మొదటి స్థానంలో నిలిచాయి. ఇవి రెండూ 10కి 7.97స్కోర్ సాధించాయి. ఆఫ్రికా దేశం ఘనా రాజధాని అక్రా స్థానికేతరులతో అత్యంత తక్కువ స్నేహపూర్వక నగరంగా నిలిచింది.
- వరల్డ్ ఆఫ్ స్టాటిస్టిక్స్ ప్రపంచ జనాభాకు సంబంధించి ఆసక్తికర మైన గణంకాలను విడుదల చేసింది. ఈ లెక్కల ప్రకారం 2100 నాటికి భారత జనాభా 1,533 మిలియన్లకు చేరుతుంది, అంతేగాక అత్యున్నత జనాభాతో అగ్ర స్తానంతో కొనసాగనుంది. చైనా జనాభా మాత్రం 771 మిలియన్ల వద్ద ఉండనున్నట్లు తెలిపారు. ఇక ప్రపంచం లో అత్యధిక జనాభా ఉండే మూడో దేశంగా 546 మిలియన్లతో నైజీరియా నిలవనుంది. తర్వాతి స్థానంలో 487 మిలియన్ల జనాభాతో పాకిస్థాన్ ఉండనుంది.
- 300 ఏళ్ల చరిత్ర కలిగి ప్రపంచంలోనే అత్యంత పురాతన దినపత్రికలలో ఒకటైన 'వీనర్ జీతంగ్' దినపత్రిక మూతపడింది.
- టైటానిక్ షిప్ శకలాలను చూసేం దుకు ఐదుగురితో వెళ్లిన టైటాన్ సబ్‌మెర్సిబుల్ తీవ్రమైన ఒత్తిడి వల్ల పేలిపోయిందని, దీంతో సంస్థ ముఖ్య కార్యనిర్వాహక అధికారి స్టాక్టన్ రష్, ఆయనతో పాటు అందులో ఉన్న ఐదుగురు పర్యాటకులు మరణించారని అమెరికన్ కోస్ట్‌గార్డ్ ప్రకటించింది.




- టిబెట్ సమస్యలపై చైనాతో చర్చించేందుకు సిద్ధమని ప్రముఖ బౌద్ధ మత గురువు దలైలామా అన్నారు.
- భారత్ వెలుపల తొలి ఐఐటీ క్యాంపస్ టాంజానియాలోని జంజిబర్‌లో నెలకొల్పనున్నట్లు విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ వెల్లడించింది.
- అత్యంత ప్రశాంతమైన దేశంగా ఐస్‌ల్యాండ్ వరుసగా 15వ సారి మొదటి ర్యాంక్‌ను చేజిక్కించుకున్నది. ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎకనామిక్స్ అండ్ పీస్ ప్రకటించిన ఈ ర్యాంకులలో మోస్ట్ పీస్‌ఫుల్ కంట్రీ జాబితాలో ఇండియా 126వ స్థానంలో నిలిచింది.
- ప్రపంచవ్యాప్తంగా అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదుతో హాటెస్ట్ డేగా జూలై 3 రికార్డు సృష్టించింది.
- ఫ్రాన్స్‌లో పర్యటిస్తున్న ప్రధాని మోదీకి ఆ దేశాధ్యక్షుడు మాక్రాన్ 'గ్రాండ్ క్రాస్ ఆఫ్ ది లిజియన్ ఆఫ్ హానర్'ను అందించారు.
- అంతర్జాతీయ క్యాంపస్‌ను ప్రారంభించిన తొలి ఐఐటీగా ఐఐటీ-మద్రాస్ రికార్డు సృష్టించింది. ఐఐటీ-మద్రాస్‌కు అనుబంధంగా టాంజానియాలోని జన్‌జిబార్‌లో అంతర్జాతీయ క్యాంపస్‌ను ఏర్పాటు చేసింది.
- ప్రపంచంలోని అతి తక్కువ నివాసయోగ్యమైన నగరంగా పాకిస్థాన్‌కు చెందిన కరాచీ నిలిచింది.
- ఫోర్బ్స్ 2023 స్వీయ మహిళా సంపన్నుల జాబితాలో నలుగురు భారతీయ-అమెరికన్ వనితలు చోటు దక్కించుకున్నారు. వీరు జయశ్రీ ఉల్లాల్, నీర్జా సేథి, నేహా నారేడే, ఇంద్రా నూయి.
- ట్రాన్స్‌జెండర్ మోడల్ రికీ మిస్ నెదర్లాండ్స్ టైటిల్ గెలిచింది. అందాలపోటీలో ఓ ట్రాన్స్‌జెండర్ టైటిల్‌ను దక్కించుకోవడం ఇదే తొలిసారి.
- రష్యాలోఅధ్యక్షుడు పుతిన్ కిరాయి సైన్యం వాగ్నర్ గ్రూప్ తిరుగుబాటు ప్రపంచవ్యాప్తంగా కలకలం సృష్టించింది. సుమారు 24గంటల పాటు తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. నాటకీయ పరిణామాల మధ్య తిరుగుబాటుదారులు తమ పురోగమనాన్ని విరమించటంతో రష్యన్లు ఒక్కసారిగా ఊపిరి పీల్చుకున్నారు. వాగ్నర్ ప్రైవేట్ మిలిటరీ కంపెనీ (పీఎంసీ)ని రష్యా సైన్యానికి చెందిన మాజీ లెఫ్టినెంట్ కర్నల్ దిమిత్రీ ఉత్కిన్ ప్రారంభించారు. పుతిన్ అధ్యక్షుడయ్యాక ఈసంస్థ ప్రిగోజిన్ చేతుల్లోకి వచ్చింది.




# అంతర్జాతీయం రౌండప్ 2023

- జపాన్ రాజధాని టోక్యోలో నిర్వహించిన ఇంటర్నేషనల్ ఫిజిక్స్ ఒలింపియాడ్-2023లో భారత విద్యార్థులు మూడు స్వర్ణం, రెండు రజత పతకాలు సాధించారు.
- ఉత్తర ఆఫ్రికా దేశమైన అల్జీరియా బ్రిక్స్ కూటమిలో తమకు సభ్యత్వం కల్పించాలని కోరుతున్నది.
- సహచర ఎంపీతో వివాహేతర సంబంధం బయట పడటంతో భారత సంతతికి చెందిన సింగపూర్ ఎంపీ లియోన్ పెరేరా తన పదవికి రాజీనామా చేశారు.
- క్యూఎస్ బెస్ట్ స్టూడెంట్ సిటీస్ సర్వే ప్రకారం ఉన్నత విద్యాభ్యాసం కోసం విద్యార్థులకు ప్రపంచంలో అత్యంత ఉత్తమమైన నగరంగా బ్రిటన్ రాజధాని లండన్ నిలిచింది. జపాన్ రాజధాని టోక్యో రెండో స్థానంలో నిలువగా, దక్షిణకొరియా రాజధాని సియోల్ మూడో స్థానం దక్కించుకున్నది.
- ప్రపంచంలో అత్యంత శక్తిమంతమైన పాస్‌పోర్ట్‌గా సింగపూర్ పాస్‌పోర్ట్ నిలిచింది. ఈ దేశ ప్రజలు వీసా లేకుండానే 192 దేశాలకు వెళ్లవచ్చు. 57 దేశాలకు ప్రయాణించే వీలు కల్పిస్తున్న భారత వీసా 80వ స్థానంలో నిలిచింది.
- భవిష్యత్తులో ఆహార కొరత లేకుండా చూసేందుకు విదేశాలకు బాస్మతీయేతర తెల్ల బియ్యం ఎగుమతులను నిషేధిస్తూ భారతదేశం తీసుకున్న నిర్ణయం అమెరికాలో గందరగోళానికి దారితీసింది. ఈ నిర్ణయం వల్ల చాలా దేశాల్లో బియ్యం సంక్షోభం ఏర్పడింది. అమెరికాతోపాటు పలు దేశాల్లోని బియ్యం ధరలకు రెక్కలొచ్చాయి. భారత్ నుంచి నెలకు సగటున 6 వేల మెట్రిక్ టన్నుల బియ్యం యూఎస్ఏకు ఎగుమతి అవుతుంది. తెలుగు రాష్ట్రాల నుంచే 4 వేల మెట్రిక్ టన్నులు ఎగుమతి అవుతుంది
- ప్రముఖ మైక్రోబ్లాగింగ్ సంస్థ ట్విట్టర్ లోగో మారింది. ఇప్పటి వరకు ట్విట్టర్‌కు పక్షి లోగో ఉండగా ఆ పక్షిని తొలగించి 'ఎక్స్' లోగోను పెట్టారు.
- జపాన్‌లోని చిబాలో జరిగిన 64వ అంతర్జాతీయ మ్యాథ్స్ ఒలింపియాడ్‌లో బెంగళూరు విద్యార్థి అతుల్(17) గోల్డ్ మెడల్ కైవసం చేసుకున్నాడు.
- పశ్చిమ మధ్య పసిఫిక్ సముద్రంలోని ద్వీప దేశమైన తువాలు సముద్ర మట్టం బాగా పెరుగుతుండటంతో కొద్ది కాలానికి నీట మునిగి అదృశ్యం అవుతుందని శాస్త్రవేత్తలు అంచనా వేస్తున్నారు.
- నేల, నీరు, బురద, రాళ్లలోనూ దూసుకెళ్లే సరికొత్త ఆల్ టెరైన్ వెహికిల్ (ఏటీవీ)ని ఫిన్లాండ్ కంపెనీ అభివృద్ధి చేసింది. 18 చక్రాలు ఉండే ఈ ఏటీవీకి 'ఫ్లయింగ్ ఐబ్రో' అని పేరు పెట్టారు
- బెంగళూరుకు చెందిన ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్, జపాన్‌లోని నీల్‌గాత యూనివర్సిటీకి చెందిన పరిశోధకులు హిమాలయాల్లో పురాతన సముద్ర అవశేషాలను కనుగొన్నారు.
- గ్లోబల్ ఇండెక్స్ 2050 నాటికి ప్రపంచలో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ గల దేశాలలో చైనా, అమెరికా తొలి రెండు స్థానాల్లో ఉన్నాయి. మూడో స్థానాన్ని భారత్ దక్కించుకుంది. 2027-28 నాటికే భారత్ అతిపెద్ద మూడవ ఆర్థిక వ్యవస్థగా అవతరించనుందని ఎస్‌బీఐ ఎకోరాప్ సర్వే తెలిపింది.
- తోషాఖానా (కానుకల ఖజానా) అవినీతి కేసులో పాకిస్థాన్ మాజీ ప్రధాని, పీటీఐ పార్టీ చీఫ్ ఇమ్రాన్ ఖాన్‌కు మూడేళ్ల జైలు శిక్ష పడింది.
- 12.3 బిలియన్ల మైళ్ల దూరంలో ఉన్న వోయేజర్2 స్పేస్‌క్రాఫ్ట్‌కు మళ్లీ సిగ్నల్స్ అందాయి. జూలైలో ఆ స్పేస్‌క్రాఫ్ట్‌తో నాసాకు లింక్ తెగిపోయింది
- మయన్మార్ పౌరనేత ఆంగ్ సాన్ సూకీకి విముక్తి లభించింది. ఆమెకు సైనిక ప్రభుత్వం క్షమాభిక్ష కల్పించింది. కానీ ఆమెను హౌజ్ అరెస్టులో ఉంచనున్నట్లు తెలుస్తోంది. 2021లో సూకీని సైన్యం అదుపులోకి తీసుకుంది.
- పాకిస్థాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్‌పై పాక్ ఎన్నికల సంఘం ఐదేళ్ల పాటు ఏ ఎన్నికల్లో పోటీ చేయకుండా నిషేధం విధించింది. తోషాఖానా అవినీతి కేసులో కోర్టు ఇమ్రాన్‌ఖానును దోషిగా తేల్చి, మూడేళ్ల శిక్ష విధించిన నేపథ్యంలో ఎన్నికల సంఘం ఈ నిర్ణయం తీసుకొన్నది.
- ఉక్రెయిన్‌పై రష్యా దాడిని ఖండించిన ప్రముఖ సైన్స్ ఫిక్షన్ రచయిత దిమిత్రి అలెక్సీవిచ్ గ్లుఖోవ్‌స్కీకి రష్యా కోర్టు జైలు శిక్ష విధించింది.
- చంద్రుడిపైకి రష్యా మళ్లీ రాకెట్ ప్రయోగం చేపట్టింది. దక్షిణ ధ్రువమే లక్ష్యంగా 'లునా -25' అనే స్పేస్‌క్రాఫ్ట్‌ను ప్రయోగించింది.
- సుమారు 50 ఏళ్ల తర్వాత రష్యా చేపట్టిన మూన్ మిషన్ ఫెయిల్ అయ్యింది.
- ప్రపంచంలోనే అత్యధికంగా బంగారం నిల్వలు ఉన్న దేశంగా గుర్తింపు యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికాకు దక్కింది. భారత దేశం 794.62 టన్నుల బంగారం నిల్వలతో 9వ స్తానంలో ఉంది.
- దక్షిణాఫ్రికాలోని జోహన్నెస్‌బర్గ్‌లో ఈనెల 22 నుంచి 24 వరకు జరగనున్న బ్రిక్స్ సదస్సులో ప్రధాని నరేంద్రమోడీ, చైనా అధ్యక్షుడు షీజిన్‌పింగ్ మరోసారి భేటీకాబోతున్నారు.
- పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ ఇటీవల ఆ దేశ జాతీయ అసెంబ్లీని రద్దు చేసిన నేపథ్యంలో ఆపద్ధర్మ ప్రధానిగా బలూచిస్థాన్‌కు చెందిన ఇండిపెండెంట్ సెనేటర్ అన్వర్ ఉల్ హాక్ కాకర్‌ను నియమించారు.
- సెప్టెంబర్ 9 నుంచి 10 వరకు ఢిల్లీలో జీ-20 సమ్మిట్ నిర్వహిస్తున్నారు. అమెరికా అధ్యక్షుడు జో




బైడెన్ సహా పలు దేశాధినేతలు ఈ సదస్సుకు హాజరవుతున్నారు.
- మహామేధావి, గొప్ప గణిత శాస్త్రవేత్త సీఆర్ రావు కన్నుమూశారు. స్టాటిస్టిక్స్‌లో ఎన్నో సిద్ధాంతాలను అభివృద్ధి చేసిన ఆయన 102 ఏళ్ల వయసులో తుది శ్వాస విడిచారు.
- పురుషుల్లో ఉండే 'వై'క్రోమోజోమ్‌కు చెందిన సంపూర్ణ జన్యుక్రమాన్ని శాస్త్రవేత్తలు గుర్తించారు. పురుషుల్లో వంధ్యత్వంతో పాటు ఇతర ఆరోగ్య కారణాలకు చెందిన లోపాలను ఆ సీక్వెన్సింగ్ ద్వారా తెలుసుకోనున్నారు.
- ఉక్రెయిన్‌పై యుద్ధంలో రష్యాకు మద్దతుగా పోరాడిన కిరాయి సైన్యం 'వాగ్నర్ గ్రూప్ అధిపతి ప్రిగోజిన్ విమాన ప్రమాదంలో మరణించాడు.
- బ్రిక్స్ గ్రూప్‌లో మరో ఆరు దేశాలు చేరనున్నాయి. అర్జెంటీనా, ఈజిప్ట్, యూఏఈ, ఇరాన్, సౌదీ అరేబియా, ఇథియోపియాలకు సభ్యత్వం ఇవ్వాలని దక్షిణాఫ్రికాలో జరిగిన సదస్సులో సభ్య దేశాలు నిర్ణయించాయి. 2024జనవరి నుంచి నూతన దేశాలకు సభ్యత్వం లభిస్తుంది.
- వివాదాస్పద చైనా 'స్టాండర్డ్ మ్యాప్-2023'ను భారత్‌తో పాటు పిలిప్పీన్స్, బ్రూనై, మలేషియా, తైవాన్ తదితర దేశాలు ఖండించాయి. భారత్‌లోని అరుణాచల్‌ప్రదేశ్, లడాఖ్ ప్రాంతాలను తమ దేశంలోనే ఉన్నట్లు చైనా తన మ్యాప్‌లో చూపించింది. దీంతో పాటు మరికొన్ని దేశాల భాగాలను తమ భూభాగంగా చిత్రీకరించింది. దక్షిణ చైనా సముద్ర భూభాగాన్ని కూడా చైనా తమ మ్యాప్‌లో పొందుపరచగా దీన్ని వియత్నాం ఖండించింది. దక్షిణ చైనా సముద్ర ప్రాంతంలో చైనా విస్తరణను గుర్తించడం లేదని పిలి ప్పీన్స్ తెలిపింది. మలేషియా కూడా దీనిని తీవ్రంగా వ్యతిరేకించింది. దక్షిణ చైనా సముద్ర



ప్రాంతంలో 80 శాతం తమదే అని చైనా తన కొత్త మ్యాప్‌లో పేర్కొనగా, ఆ ప్రాంతంలో తమ జలాలు కూడా ఉన్నట్లు పిలిప్పీన్స్, బ్రూనై,మలేషియా, తైవాన్ దేశాలు పేర్కొంటున్నాయి.
- స్పెయిన్‌లో ఏటా ఆగస్టు నెల చివరి బుధవారం నాడు 'లా టొమాటినా' పేరుతో జరుపుకునే టమాటా ఫెస్టివల్ ను ఘనంగా నిర్వహించారు.
- సింగపూర్ దేశ తొమ్మిదో అధ్యక్షుడిగా భారత సంతతి వ్యక్తి, ఆర్థికవేత్త థర్మన్ షణ్ముగరత్నం ఎన్నికయ్యారు.
- శాస్త్రవేత్తలు మొట్టమొదటిసారిగా ఆక్సిజన్-28 ఐసోటోప్‌ను గుర్తించారు. ఈ ఆక్సిజన్-28 ఐసోటోప్ 20 న్యూట్రాన్‌లను, ఎనిమిది ప్రోటాన్‌లను కలిగి ఉంటుంది. ఇప్పటి వరకు అందుబాటులో ఉన్న ఆక్సిజన్ రకాల్లో ఇది పరిమాణంలో పెద్దదిగా చెప్పవచ్చు.
- గాబన్ దేశంలో అధ్యక్షుడిని పదవీచ్యుడిని చేసి సైన్యం అధికారాన్ని హస్తగతం చేసుకున్నది.
- అమెరికాలోని కాలిఫోర్నియా రాష్ట్రంలో కుల వివక్ష వ్యతిరేక బిల్లును తెచ్చారు.
- ఎమ్మర్సన్ మంగాగ్వా వరుసగా రెండోసారి జింబాబ్వే అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు.
- ప్రపంచంలో అత్యంత కాలుష్య నగరంగా భారత దేశ రాజధాని ఢిల్లీ నిలిచింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్దేశించిన వార్షిక సగటు కాలుష్య పరిమితి (5 మైక్రోగ్రామ్స్ పర్ క్యూబిక్ మీటర్) కంటే ఢిల్లీలో కాలుష్యం చాలా అధికంగా ఉన్నట్టు యూనివర్సిటీ ఆఫ్ షికాగో ఎనర్జీ పాలసీ ఇన్‌స్టిట్యూట్ విడుదల చేసిన ఎయిర్ క్వాలిటీ లైఫ్ ఇండెక్స్ (ఏక్యూఎల్ఐ) స్పష్టం చేసింది.
- 2023-24 ఆర్థికసంవత్సరంలో ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో భారత ఆర్థిక వృద్ధి రేటు 7.8%గా నమోదైంది. గత త్రైమాసికంలో 6.1% వృద్ధి రేటు నమోదైంది. ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలన్నీ భారత్ వైపు చూస్తుండటమే దీనికి కారణం.


గత కొంత కాలం నుంచి చైనా గడ్డు పరిస్తితులను ఎదుర్కొంటోంది. వృద్ధి, రికార్డు స్థాయిలో యువత నిరుద్యోగం, తక్కువ విదేశీ పెట్టుబడులు, బలహీన ఎగుమతులు లాంటి సమస్యలతో సతమతమవుతోంది. ఈ క్రమంలో భారత వృద్ధి రేటు పెరిగింది.
- భారత్ అధ్యక్షతన జరుగుతున్న జీ20 దేశాధినేతల శిఖరాగ్ర సమావేశంలో ఆఫ్రికన్ యూనియన్‌కు జీ20లో శాశ్వత సభ్యత్వం కల్పించారు. ఈ సందర్భంగా ఆఫ్రికన్ యూనియన్ అధినేత అజాలీ అసౌమనీని శాశ్వత సభ్యులకు కేటాయించిన కుర్చీలో కూర్చోబెట్టారు.
- చంద్రుడిపైకి ల్యాండర్ మిషన్ విజయవంతంగా ప్రయోగించినందుకు జపాన్ ఏరోస్పేస్ ఎక్స్‌ప్లోరేషన్ ఏజెన్సీని ఇస్రో గురువారం అభినందించింది.
- చంద్రుడిపై దక్షిణ ధ్రువానికి 600 కిలోమీటర్ల దూరంలో విక్రమ్ ల్యాండైంది. ఆ ల్యాండింగ్ సైట్‌కు చెందిన ఫోటోలను నాసా రిలీజ్ చేసింది.
- దేశ రాజధాని ఢిల్లీలో ఈ నెల 9, 10 తేదీల్లో జీ-20 సదస్సును నిర్వహించారు. ఈసమావేశాలకు ప్రపంచ దేశాలకు చెందిన అధినేతలు భారత్‌కు తరలి వచ్చారు. అమెరికా అధ్యక్షుడు జో బిడెన్, బ్రిటన్ ప్రధాని రిషి సునక్, కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో,



ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్, జపాన్ ప్రధాని ఫిమియో కిషిడా, ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ అల్బనీస్, దక్షిణ కొరియా అధ్యక్షుడు సహా 20 దేశాల అధ్యక్షులు, ప్రధానులు సమావేశంలో పాల్గొనేందుకు ఢిల్లీకి చేరుకున్నారు.
- ఇజ్రాయెల్ శాస్త్రవేత్తలు స్త్రీ, పురుషుల కలయికతో సంబంధం లేకుండానే పిండాన్ని సృష్టించారు. రెహోవాత్‌లోని వీజ్‌మన్ ఇన్‌స్టి ట్యూట్ ఆఫ్ సైన్స్‌కు చెందిన పరిశో ధకుల బృందం ఈ విప్లవాత్మక ఆవిష్కరణ చేసింది. మనిషి మూలకణాన్ని ఉపయోగించి అచ్చంమానవ పిండాన్ని పోలిన ఆకారాన్ని వారు సృష్టించారు.
- రొటేషన్ పద్ధతిలో జీ20కి అధ్యక్షత వహించే క్రమంలో 2024 సమావేశాలకు బ్రెజిల్, 2025లో దక్షిణాఫ్రికా ఆతిథ్యం ఇవ్వనున్నాయి. ఈ క్రమంలో 2026 సమావేశాలకు అమెరికా నేతృత్వం వహించాల్సి ఉంది.
- భారత్, మిడిల్ ఈస్ట్, యూరోప్ మధ్య వాణిజ్య సంబంధాలను పెంపొందించేందుకు కనెక్టివిటీ కారిడార్‌ను ప్రపంచ నేతలు ప్రారంభించారు. ఢిల్లీలో జరిగిన జీ20 శిఖరాగ్ర సమావేశంలో ఈ మేరకు చారిత్రక నిర్ణయం తీసుకున్నారు.
- జీ20 ఈ ఏడాది సదస్సు థీమ్‌గా ఒక భూమి, ఒక కుటుంబం, ఒకే భవిష్యత్‌ను ప్రతిబింబించే వసుధైక కుటుంబ భావనను ఎంచుకున్నారు. సదస్సు చివరి రోజు అధ్యక్ష అధికార దండాన్ని ప్రధాని నరేంద్ర మోదీ బ్రెజిల్ అధ్యక్షుడికి అంద చేశారు.
- ప్రఖ్యాత టైమ్ మ్యాగ్‌జైన్ రూపొందించిన టాప్ 100 ఎమర్జింగ్ లీడర్స్ జాబితాలో భారత మహిళల క్రికెట్ జట్టు కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్‌తోపాటు మరో ఇద్దరు భారతీయులు చోటు దక్కించుకున్నారు.
- ప్రపంచంలోనే అత్యంత పొడవైన కుక్క గా గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్‌లో చోటు దక్కించుకున్న గ్రేట్ డేన్ కుక్క జ్యూస్ మరణించింది.గ్రేట్ డేన్ 1.046 మీటర్ల (3 అడుగుల 5.18 అంగుళాలు) పొడవు ఉండేది.
- 'పవర్ పాయింట్ ప్రజెంటేషన్' సాఫ్ట్‌వేర్ రూపకర్తల్లో ఒకరైన డెన్నిస్‌ఆస్టిన్(76) అమెరికాలో కన్నుమూశారు.
- కెనడాలోని ఖలిస్థాన్ అనుకూల అంశాలకు వ్యతిరేకంగా చర్యలు తీసుకోవాలన్న భారత్ పిలుపు పట్ల ఆ దేశ ప్రభుత్వం ఉదాసీనత కారణంగా ఇరు దేశాల మధ్య సంబంధాలు క్షీణించాయి.
- పశ్చిమ బెంగాల్లోని శాంతినికేతన్, కర్ణాటకలోని బేలూర్, హళేబీడ్, సోమనాథ్పురాలోని 'హొయసల' దేవాలయాలను ప్రపంచవారసత్వ కట్టడాల జాబితాలోకి చేర్చినట్లు యునెస్కో వెల్లడించింది. సౌదీ అరేబియాలో జరుగుతోన్న 45వ వరల్డ్ హెరి టేజ్ కమిటీలో ఈ నిర్ణయం తీసుకున్నారు. దీంతో భారత్ నుంచి ఈ జాబితాలో వారసత్వ గుర్తింపు పొందిన ప్రదేశాల సంఖ్య 42కి చేరింది.
- ఆధునికయుగంలో భారత్ వెలుపలనిర్మితమైన ప్రపంచంలోనే అతిపెద్ద హిందూ దేవాలయం అక్టోబరు 8న అమెరికాలోని న్యూజెర్సీలో ప్రారంభం కానుంది.
- అంతరిక్షంలో రెండు దశాబ్దాలకు పైగా వ్యోమగాములకు సేవలందిస్తున్న ఇంటర్నేషనల్ స్పేస్ స్టేషన్ (ఐఎస్ఎస్)ను కూల్చేందుకు అమెరికా అంతరిక్ష పరిశోధన సంస్థ (నాసా) నిర్ణయించింది. 2031 నాటికి దీన్ని కూల్చివేయాలని నిర్ణయించారు ఐఎస్ఎస్‌ను న్యూజిలాండ్, సౌత్ అమెరికా మధ్యలో ఉన్న పసిఫిక్ మహా సముద్ర జలాల్లోని శాటిలైట్ శ్మశానవాటికగా పిలిచే పాయింట్ నిమో వద్ద కూల్చివేస్తారు.
- భారత్‌లో దౌత్యపరమైన కార్యకలాపాలను నిలిపివేస్తున్నామని అఫ్ఘానిస్థాన్ రాయబార కార్యాలయం ప్రకటించింది.
- ఇస్రో ప్రయోగించిన ఆదిత్య-ఎల్1 శాటిలైట్ భూ కక్ష్యలను పూర్తి చేసుకొని, భూ ట్రాన్స్‌ఫర్ కక్ష్యలోకి ప్రవేశించి, భూ ఉపరితలం నుంచి 9.2 లక్షల కిలోమీటర్ల దూరంలోని భూ ప్రభావ గోళాన్ని దాటి సూర్యుడి వైపు ప్రయాణిస్తోంది.
- ప్రముఖ భారతీయ ఆధ్యాత్మిక గురువులు శ్రీశ్రీ రవిశంకర్, ఆచార్య లోకేశ్ ముని ప్రపంచశాంతి, కోసం గొప్ప కృషి చేస్తున్నట్లు అమెరికన్ కాంగ్రెస్ ప్రశంసించింది. వాషింగ్టన్ డీసీలోని నేషనల్ మాల్‌లో 'ఆర్ట్ ఆఫ్ లివింగ్' ఆధ్వర్యంలో జరుగుతున్న నాలుగో ప్రపంచ సాంస్కృతిక ఉత్సవాల ప్రారంభ కార్యక్రమంలో ప్రత్యక్షంగా దాదాపు 10 లక్షల మంది వీక్షించినట్లు ఆర్ట్ ఆఫ్ లివింగ్ ప్రకటించింది.


# అంతర్జాతీయం
## రౌండప్ 2023

- ఇజ్రాయెల్, పాలస్తీనా మధ్య మరోసారి ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. అక్టోబరు 7 ఉదయం గాజా నుంచి హమాస్ (పాలస్తీనా ఉగ్రవాద సంస్థ) వేలాది రాకెట్లతో ఇజ్రాయెల్‌పై మెరుపుదాడి చేయడంతో.. ఈ రెండింటి మధ్య యుద్ధ వాతావరణం నెలకొంది.
- చికాగోకు చెందిన 104 ఏండ్ల దరోతీ హాఫ్నర్ విమానం నుంచి దూకి స్కైడైవ్ చేసిన అత్యంత వృద్ధ మహిళగా రికార్డు సాధించింది.
- అణు సామర్థ్యం కలిగిన 'బురెవెస్నిక్' అనే క్రూయిజ్ క్షిపణిని తాము ఇటీవలే విజయవంతంగా పరీక్షించినట్లు రష్యా అధ్యక్షుడు పుతిన్ వెల్లడించారు.
- ప్రపంచంలోనే అతి ఎత్తైన చెక్క భవనం పశ్చిమ ఆస్ట్రేలియాలోని దక్షిణ పెర్త్‌లో నిర్మిస్తున్నారు.
- నార్డిక్ దేశాల సాహిత్యంలో అద్భుతమైన నాటకాలు, నవలలు, చిన్న పిల్లల కథలు రాసిన జాన్ ఫోసెను 2023 సాహిత్య నోబెల్ వరించింది.
- నర్గెస్ మొహమ్మదికి ఈ యేటి నోబెల్ శాంతి బహుమతి లభించింది
- అంతరిక్షంలో ప్రతి ఆరేళ్లకోమారు భూమికి అత్యంత సమీపంగా వచ్చే ఆస్టరాయిడ్ 'బెన్ను', 2182లో భూమిని ఢీకొనే ప్రమాదముందని నాసా సైంటిస్టులు అంచనావేశారు.
- 'క్వాంటం డాట్స్' ఆవిష్కరణలో పరిశోధనలకుగాను మౌంజి బావెండి, లూయిస్ ఇ బ్రస్, అలెక్సీ ఐ ఎకిమోవ్‌లకు రసాయన శాస్త్రంలో నోబెల్ ప్రైజ్ లభించింది.
- హైదరాబాద్‌లో నిర్మించిన ప్రపంచంలోని అతి పెద్ద 125 అడుగుల అంబేద్కర్ విగ్రహానికి ప్రతిరూపాన్ని అమెరికాలో వైట్‌హౌస్‌కు 21 మైళ్ల దూరంలోని మేరీలాండ్ రాష్ట్రం అకోకీక్ నగరంలో 13 ఎకరాల విస్తీర్ణంలో స్టాచ్యూ ఆఫ్ ఈక్వాలిటీ (సమతా మూర్తి) పేరుతో ఏర్పాటు చేశారు. అహ్మదాబాద్‌లో అతిపెద్ద సర్దార్ పటేల్ విగ్రహాన్ని తయారు చేసిన ప్రముఖ శిల్పి రామ్ సుతార్ ఈ విగ్రహాన్ని రూపొందించారు.
- భారత్‌కు చెందిన సీరం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా (ఎస్ఐఐ) సహకారంతో ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ రూపొందించిన మలేరియా టీకాకు ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌వో)ఆమోదం లభించింది.
- ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆధ్వర్యంలో ప్రపంచ సాంస్కృతిక ఉత్సవాలు వాషింగ్టన్‌లో నిర్వహించారు. భారత మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్, మారిషస్ అధ్యక్షుడు పృథ్వీరాజ్ సింగ్ రూపున్, జపాన్ దివంగత ప్రధాని షింజో అబే సతీమణి అకీ అబే, అమెరికాలో ప్రముఖ సర్జన్ డాక్టర్ వివేక్‌మూర్తి తదితరులు హాజరయ్యారు. తొలి రోజున జరిగిన కార్యక్రమాలను దాదాపు 10 లక్షలమంది ప్రత్యక్షంగా వీక్షించినట్టు ఆర్ట్ ఆఫ్ లివింగ్ ప్రకటించింది.
- అమెరికాలోని కాలిఫోర్నియా రాష్ట్రంలోని ఫ్రెస్నో కుల వివక్షను నిషేధించిన రెండో నగరంగా గుర్తింపు పొందింది.
- భౌతిక శాస్త్రంలో ప్రతిష్ఠాత్మక నోబెల్ పురస్కారాన్ని అమెరికాకు చెందిన ఫెర్రీ అగోస్తిని, జర్మనీకి చెందిన ఫెరెన్స్ క్రౌజ్, స్వీడన్‌కు చెందిన అన్నె ఎల్ హ్యులియర్ కు ప్రకటించారు.
- కొవిడ్-19 వ్యాక్సిన్ తయారీకి మార్గం సుగమం చేసే మెసెంజర్ ఆర్ఎన్ఎ సాంకేతికతపై పని చేసినందుకు గాను.. కటాలిన్ కారికో, డ్రూ వెయిస్‌మాన్‌లకు నోబెల్ వైద్య బహుమతి లభించింది
- ఆధునిక సైంటిస్టుల లెక్క ప్రకారం ప్రాథమిక రుచులు ఐదే ఉన్నాయి. తాజాగా ఆరో రుచి అమ్మోనియం క్లోరైడ్ వల్ల ఏర్పడుతున్నదని యూనివర్సిటీ ఆఫ్ సదరన్ కాలిఫోర్నియా సైంటిస్టులు కనుగొన్నారు.
- పాలస్తీనాకు చెందిన తీవ్రవాద గ్రూపు హమాస్ అల్ అక్సా ఫ్లడ్ అనే ఆపరేషన్ చేపట్టింది. దానిలో భాగంగా సుమారు 5వేల రాకెట్లతో ఇజ్రాయిల్‌పై దాడి చేసింది. ఆ ఘటనకు ప్రతీకరంగా.. ఇజ్రాయిల్ దళాలు ఆపరేషన్‌కు ఐరన్ స్వార్డ్స్ చేపట్టారు.
- ఇజ్రాయెల్-హమాస్ యుద్ధనేపథ్యంలో ఇజ్రాయెల్‌లో చిక్కుకున్న భారతీయులను క్షేమంగా స్వదేశానికి తీసుకొచ్చేందుకు భారత ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ అజయ్ విజయవంతంగా కొనసాగుతున్నది.
- హాలీవుడ్ నటుడు, నిర్మాత మైఖేల్ డగ్లస్ సత్యజిత్ రే జీవిత సాఫల్య పురస్కారానికి ఎంపికయ్యారు.
- అంతరిక్షం నుంచి భూమిపైకి తీసుకొచ్చిన బెన్ను గ్రహశకలం నమూనాల్లో నీరు, కార్బన్ ఆనవాళ్లు ఉన్నట్టు నాసా వెల్లడించింది.
- మహాత్మా గాంధీ 8 అడుగుల విగ్రహాన్ని దక్షిణాఫ్రికాలోని జొహన్నెస్‌బర్గ్‌లో ఉన్న టాల్‌స్టాయ్ ఫార్మ్‌లో ఆవిష్కరించారు.
- భారత్ వెలుపల అతిపెద్ద హిందూ దేవాలయం అమెరికా లోని న్యూజెర్సీ రాష్ట్రం రాబిన్స్‌విల్లే నగరంలో ప్రారంభమైంది.
- బ్రిటన్‌లో నాలుగేళ్ల పాటు ప్రవాస జీవితం గడిపిన పాకిస్తాన్ మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్ స్వదేశానికి చేరుకున్నారు.
- ఐక్యరాజ్యసమితి (ఐరాస), జెనీవాలోని అంతర్జాతీయ సంస్థలకు శాశ్వత ప్రతినిధిగా అరిందమ్ బాగ్చి నియమితులయ్యారు.
- గాజాలో కాల్పుల విరమణ తీర్మానంపై ఐక్య రాజ్యసమితి జనరల్ అసెంబ్లీలో జరిగిన ఓటింగ్‌కు భారత్ దూరంగా ఉన్నది. ఉగ్రవాద సంస్థ హమాస్ గురించి ఎలాంటి ప్రస్తావన లేకపోవడంతో ఈ తీర్మానానికి మద్దతు ఇవ్వలేదని భారత్ వెల్లడించింది.
- చైనా మాజీ ప్రధాని లీ కెకియాంగ్ (68) షాంఘైలో మృతి చెందారు.
- 2023 విశ్వ సుందరి కిరీటాన్ని నికరాగ్వాకు చెందిన షెన్నిస్ పలాసియోస్ గెల్చుకుంది. భారత్‌కు చెందిన మిస్ ఇండియా శ్వేత శారద టాప్ 20లో నిలిచారు. తొలిసారి పాకిస్థాన్ తరఫున ఎరికా రాబిన్ పాల్గొన్నారు.
- పాకిస్థాన్‌కు చెందిన లష్కరే తోయిబా ఉగ్ర సంస్థపై ఇజ్రాయిల్ నిషేధం ప్రకటించింది.
- ఆఫ్రికా దేశమైన లైబీరియా నూతన అధ్యక్షుడిగా జోసఫ్ బోయకై ఎన్నికయ్యారు.
- అర్జెంటీనా కొత్త అధ్యక్షుడిగా జేవియర్ మిల్లా బాధ్యతలు స్వీకరించనున్నారు.
- తమ దేశంలో ఉన్న సైనికులను భారత్ ఉప సంహరించుకోవాలని మాల్దీవుల నూతన అధ్యక్షుడు మహమ్మద్ ముయిజ్జు కోరారు.
- స్పెయిన్ ప్రధానిగా పెడ్రో శాంచెజ్ ఎన్నికయ్యారు. ప్రస్తుతం ఆయన తాత్కాలిక ప్రధానిగా వ్యవహరిస్తున్నారు.
- ఇజ్రాయెల్ - హమాస్ యుద్ధం నేపథ్యంలో గాజాలో మానవతా సహాయం కోసం యుద్ధాన్ని నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ ఐక్య రాజ్యసమితి భద్రతా మండలి తీర్మానం చేసింది.
- యుద్ధ నేరాలకు పాల్పడ్డారనే అభియోగాలపై సిరియా అధ్యక్షుడు బషర్ అషద్, అతని సోదరుడు, మరో ఇద్దరు ఆర్మీ జనరల్స్‌పై ఫ్రెంచ్ న్యాయస్థానం అభిశంసించింది.
- పాలస్తీనా ప్రాంతాలను ఇజ్రాయెల్ ఆక్రమించడంతో పాటు అక్కడ స్థిరపడటాన్ని ఖండిస్తూ యునైటెడ్ నేషన్స్ (యూఎన్)లో చేసిన తీర్మానానికి భారత్ మద్దతు తెలిపింది. అమెరికా, కెనడా సహా ఏడు దేశాలు ఈ తీర్మానాన్ని వ్యతిరేకించాయి. పద్దెనిమిది దేశాలు ఓటింగ్‌కు దూరంగా ఉన్నాయి
- నోబెల్ పురస్కార గ్రహీత, అమెరికా మాజీ విదేశాంగ మంత్రి హెన్రీ కిసింజర్(100) కనెక్టికట్‌లోని తన ఇంట్లో మరణించారు. అమెరికా చరిత్రలో అత్యంత ప్రభావిత విదేశాంగ మంత్రిగా కిసింజర్ పేరు గడించారు. వియత్నాం యుద్ధంలో అమెరికా సైన్యం ప్రమేయానికి ముగింపు పలకడంలో సహాయ పడినందుకు 1973లో ఆయనకు నోబెల్ శాంతి బహుమతి లభించింది.
- ప్రధాని నరేంద్రమోదీ యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లో జరిగిన కాప్ 28 సదస్సు (వాతావరణ మార్పుల సదస్సు) కు హాజరయ్యారు. 2028లో జరగాల్సిన కాప్33 సదస్సును భారత్‌లో నిర్వహిస్తామని ప్రధాని ప్రతిపాదించారు. ప్రపంచ జనభాలో భారతదేశపు జనాభా 17 శాతం ఉన్నదని, కానీ ప్రపంచవ్యాప్తంగా విడుదలయ్యే కర్బన ఉద్గారాల్లో భారత్ నుంచి విడుదలయ్యేది కేవలం 4 శాతమే అని ప్రధాని చెప్పారు.
- సిక్కు వేర్పాటువాది గురుపత్వంత్ సింగ్ పన్నూన్ హత్యకు ఓ భారతీయుడు కుట్ర పన్నినట్లు అభియోగాలు నమోదైన కేసులో అమెరికాదర్యాప్తు చేస్తున్నది.
- ఇస్రో శాస్త్రవేత్త లలితాంబికకు అత్యున్నత ఫ్రెంచ్ పౌర గౌరవ పురస్కారం లభించింది.
- 'మా అంతరిక్ష ఆస్తులపై అమెరికా దాడులకు ప్రయత్నిస్తే మేంఆ దేశ నిఘా శాటిలైట్లను ధ్వంసం చేస్తాం. అలాంటి చర్యలను యుద్ధ ప్రకటనగా భావి స్తాం' అని అమెరికాను ఉత్తర కొరియా హెచ్చరించిం ది.
- ఇటలీలోని గారిసెండ టవర్ కూలే ప్రమాదంలో ఉన్నది. శిథిల దశకు చేరుకున్న ఆ టవర్ చుట్టూ ప్రత్యేకను ఇనుప కంచెను ఏర్పాటు చేస్తున్నారు.
- రష్యా జనాభానుపెంచడానికి మహిళలు నడుం బిగించాలని అధ్యక్షుడు పుతిన్ పిలుపునిచ్చారు. కనీసం ఎనిమిది మంది పిల్లలను కనాలని సూచించారు.
- ప్రతిష్ఠాత్మక బుకర్ ప్రైజ్-2023ను ఐరిష్ రచయిత పాల్ లించ్ గెలుచుకున్నారు. ఆయన రాసిన 'ప్రాఫెట్ సాంగ్' పుస్తకానికి ఈ అవార్డు లభించింది.
- భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మరోసారి ప్రపంచంలోకెల్లా అత్యధిక ప్రజామోదం గల నేతగా నిలిచారు. యుఎస్‌కు చెందిన మార్నింగ్ కన్సల్ట్ అనే సంస్థ నిర్వహించిన సర్వేలో భారతదేశంలో 76 శాతం మంది ప్రజలు ప్రధాని మోదీ నాయకత్వాన్ని కోరు కుంటున్నారు.
- భారత యువ చెస్ ప్లేయర్ ఆర్ వైశాలికి స్పెయిన్‌లో బ్రెగెట్ ఓపెన్‌లో టైటిల్ గెలువడం ద్వారా గ్రాండ్‌మాస్టర్(జీఎం)హోదా దక్కింది.
- అమెరికాకు చెందిన ప్రముఖ నటి, గాయని, రచయిత్రి టేలర్ స్విఫ్ట్ 2023 ఏడాదికి టైమ్ మ్యాగ్‌జైన్ 'పర్సన్ ఆఫ్ ద ఇయర్'గా ఎంపికయ్యారు.
- అఫ్గానిస్థాన్‌లోని తాలిబన్ ప్రభుత్వానికి దౌత్యపరమైన గుర్తింపు ఇచ్చిన తొలి దేశంగా చైనా నిలిచింది.
- సైఫొద్దీన్ దావుదీ బోరా కమ్యూనిటీకి అధిపతి, భారత పౌరుడైన డాక్టర్ సైద్నా ముఫదల్ సైఫొద్దీన్‌కు పాకిస్థాన్ ఆ దేశ అత్యున్నత పౌర పురస్కారమైన 'నిషాన్ ఏ పాకిస్థాన్'ను ఇచ్చింది.
- రొమాంటిక్ అప్పీల్‌ను సూచించే 'రిజ్..' అనే పదం వర్డ్ ఆఫ్ ది ఇయర్‌గా 'ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ ప్రెస్' (ఓయూపీ) ఎంపికచేసింది.
- ఎక్కువ మంది పిల్లల్ని కనాలని ఉత్తర కొరియా తల్లులకు దేశాధినేత కిమ్ పిలుపునిచ్చారు.
- తమిళనాడుకు చెందిన ప్రముఖ కవి, తత్వవేత్త, నీతిజ్ఞుడు తిరువళ్ళువార్ ను యూరోపియన్ దేశమైన ఫ్రాన్స్ గౌరవిస్తూ సెర్గి నగరంలో తిరువళ్ళువార్ విగ్రహాన్ని ఆవిష్కరించారు.
- కువైట్ దేశపు రాజు షేక్ నవాఫ్ అల్-అహ్మద్ అల్-సబా అనారోగ్యంతో ఆయన కన్నుమూశారు.
- భారత పార్లమెంట్‌లో నిరసనకారులు అలజడి సృష్టించినట్లు అల్బేనియా పార్లమెంట్‌లో ప్రతిపక్ష డెమొక్రటిక్ పార్టీ నాయకులు గులాబీ రంగు పొగ వదిలారు.
- మిస్ ఇండియా యూఎస్‌ఏ-2023గా రిజుల్ మైనీ నిలిచారు.
- శిలాజ ఇంధనాలకు దూరంగా ఉండాలని కాప్ సదస్సుల్లో ప్రపంచ దేశాలు నిర్ణయించాయి. దుబాయ్‌లో జరుగుతున్న కాప్-28 సమావేశాల్లో మణిపూర్‌కు చెందిన లిసిప్రియా కాంగుజమ్ అనే 12 ఏళ్ల బాలిక అకస్మాత్తుగా చర్చా వేదికపైకి వచ్చి పెట్రోల్, డీజిల్ వంటి శిలాజ ఇంధనాల వాడకానికి వ్యతిరేకంగా నినాదాలు చేసింది.
- 2011-21 మధ్య వ్యవధిలో ప్రపంచవ్యాప్తంగా రోడ్డు ప్రమాద మరణాల సంఖ్య 1.25 మిలియన్ల నుంచి 1.19 మిలియన్లకు తగ్గగా, భారత్‌లో మాత్రం 1.34 లక్షల నుంచి 1.54లక్షలకు పెరిగినట్టు వివరించింది. ప్రపంచ రోడ్డు ప్రమాద మరణాల్లో భారత్ వాటా 11 శాతం నుంచి 13 శాతానికి పెరిగినట్టు తెలిపింది.
- వలసలను అరికట్టటానికై రష్యాతో సరిహద్దులను మూసివేస్తున్నట్లు ఫిన్లాండ్ ప్రకటించింది.
- న్యూజిలాండ్ నూతన ప్రధానిగా క్రిస్టఫర్ లక్సన్ ప్రమాణస్వీకారం చేసారు.
- 2003లో అత్యధికులు ఆన్‌లైన్‌లో వెతికిన పదం 'అథెంటిక్', రిజ్, డీప్‌ఫేక్, కబుట్స్ అనే పదాలను కూడా అద్యధికులు సెర్చ్ చేసారు.
- ఇండోనేషియా రాజధాని జకార్తాలో తృణధాన్యాల పండుగ ప్రారంభమైనది.
- నెదర్లాండ్స్‌లో జరిగిన ఎన్నికల్లో గేర్డ్ వైల్డర్స్ విజయం సాధించారు.
- అర్జెంటీనా నూతన అధ్యక్షునిగా జేవియర్ మిలి ఎన్నికయ్యారు.
- అమెరికాకు చెందిన స్పేస్ ఎక్స్ ప్రతిష్టాత్మక ప్రాజెక్టు స్టార్‌షిప్ రెండోసారి విఫలమైంది.
- స్పెయిన్ ప్రధానమంత్రిగా పెడ్రోశాంచెజ్ ఎన్నికయ్యారు.
- త్రిపురలోని నిశ్చింతపూర్ నుండి బంగ్లాదేశ్‌లోని గంగాసాగర్‌కు కీలక రైలు మార్గం ప్రారంభమైనది.
- రువెన్ అజర్‌ను భారతదేశంలో తమ దౌత్యవేత్తగా ఇజ్రాయిల్ నియమించింది.
- చైనాకు చెందిన విలాసవంతమైన నౌక మోబీ లెగసీ గాంగ్‌జా నుండి ఇటలీకి ప్రయాణం ప్రారంభించినది. 13అంతస్తుల ఈ నౌకలో 2500 మంది ప్రయాణికులను తీసుకెళ్ళవచ్చు. 70వేల టన్నుల బరువు తరలించే సామర్థ్యం కలిగి ఉంది.






- విలాసవంతమైన పర్యాటక విహారనౌక యం.వి. గంగా విలాస్‌ను ప్రధానమంత్రి నరేంద్రమోడీ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రారంభించారు. ప్రపంచంలోనే అతి పొడవైన నదీ పర్యాటక నౌక గంగా విలాస్ ఐదు భారతీయ రాష్ట్రాలతో పాటు బంగ్లాదేశ్ మీదుగా ప్రయాణిస్తుంది.
- హత్యాయత్నంనేరంలో దోషిగా తేలిన లక్షద్వీప్ ఎంపీ మహమ్మద్ ఫైజల్‌ను అనర్హునిగా ప్రకటిస్తూ లోక్‌సభ సెక్రటేరియట్ నోటిఫికేషన్ విడుదల చేసింది
- భారతదేశంలోని మొత్తం సంపదలో 40 శాతం కంటే అధిక సంపద ఒక శాతం లోపు ఉన్న కుబేరుల వద్దే ఉందని, భారత్‌లో ఆర్థిక అసమానతలు అధికంగా ఉన్నాయని, ఆక్స్ ఫామ్ ఇంటర్నేషనల్ తన వార్షిక నివేదికలో వెల్లడించింది. కుబేరుల సంపదపైన పన్ను విధించాలని తద్వారా పేద ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించాలని ఈ నివేదిక పేర్కొంది.
- ఛత్తీస్‌గఢ్‌లోని జగదల్‌పూర్ సమీపంలో కాంగెల్ లోయ జాతీయ పార్కులో అత్యంత అరుదైన నారింజ రంగు గబ్బిలం కనిపించింది.
- బెంగుళూరు సమీపంలో చిక్‌బళ్లాపురం తాలూకా హవలగుత్తి వద్ద ఇషా ఫౌండేషన్ ఆధ్వర్యంలో 112 అడుగుల ఎత్తైన ఆదియోగి (శివుడు) విగ్రహాన్ని ఆవిష్కరించారు.
- భారతీయ జనతాపార్టీ అధ్యక్షునిగా జయప్రకాష్ నడ్డా మరోసారి ఎంపికయ్యారు.
- ముంబైలో నేవీచీఫ్‌అడ్మిరల్ ఆర్ హరికుమార్ సమక్షంలో ఐఎన్ఎస్ వాగిర్ జలాంతర్గామి నౌకా దళంలోకి రంగప్రవేశం చేసింది. 'వాగిర్ అంటే ఇసుక సొర చేప అని అర్థం. అత్యాధునిక స్టీల్త్ టెక్నా లజీ, రాడార్‌కు చిక్కకుండా ఉండటం దీని ప్రత్యేకతలు.
- నేతాజీ సుభాష్ చంద్రబోస్ స్మారకార్థం అండమాన్-నికోబార్ దీవుల్లో నిర్మించేందుకు ప్రతిపాదించిన మెమోరియల్ నమూనాను ప్రధాని మోదీ వర్చువల్‌గా ఆవిష్కరించారు. 'పరాక్రమ్ దివస్' సందర్భంగా అండమాన్- నికోబార్‌లోని 21 దీవులకు 'పరమ్ వీర్ చక్ర' అవార్డు గ్రహీతల పేర్లను పెట్టారు.
- ఇంకోవాక్ వ్యాక్సిన్‌ను హైదరాబాద్‌కు చెందిన భారత్ బయోటెక్ కంపెనీ తయారు చేసింది.
- సిక్కిం ప్రభుత్వం మహిళా ఉద్యోగులకు సంవత్సరం పాటు మాతృత్వ సెలవులు ఇస్తామని ప్రకటించింది సంతానోత్పత్తి రేటును రేటును పెంచే దిశగా ఈ చర్య తీసుకుంది.
- అత్యధిక జనామోదం పొందిన ప్రపంచ నేతల్లో




ప్రధాని మోదీ అగ్రస్థానంలో నిలిచారు. 22మంది దేశాధినేతలతో రూపొందించిన జాబితాలో మోదీ నంబర్ 1గా నిలిచారు. ప్రముఖ బిజినెస్ ఇంటెలిజెన్స్ కంపెనీ 'మార్నింగ్ కన్సల్ట్' రూపొందించిన ఈ జాబితాలో 78 శాతం ప్రజామోదంతో మోదీ ప్రథమ స్థానంలో నిలిచారు. బ్రిటన్ ప్రధాని, భారత సంతతికి చెందిన రిషి సునాక్ 30 శాతం ప్రజామోదంతో పదో స్థానంలో నిలవడం గమనార్హం.

- భారత రెజ్లింగ్ సమాఖ్య అధ్యక్షుడు బ్రిజ్ భూషణ్ పై వచ్చిన లైంగిక వేధింపుల ఆరోపణపై ఏర్పాటు చేసిన విచారణ కమిటీకి ప్రముఖ బాక్సర్ మేరీకోమ్ నాయకత్వం వహిస్తారు.
- అత్యంత అరుదైన పల్లాస్ క్యాట్స్ అడవి పిల్లి జాతిని జంతుశాస్త్రవేత్తలు ఎవరెస్టు శిఖరంపై కనుగొన్నారు.
- 2021లో జరగాల్సిన దేశవ్యాప్త జనగణన ప్రక్రియను 2024కు వాయిదా వేస్తూ కేంద్రం విధానపరమైన నిర్ణయం తీసుకొన్నది.
- 'గ్లోబల్ ఫైర్ పవర్' నివేదిక ప్రకారం మిలటరీ సామర్థ్యంలో భారతదేశం 4వ స్థానంలో నిలి చింది. అమెరికా, రష్యా, చైనా మొదటి మూడు స్థానాల్లో ఉన్నాయి.
- శ్రీనగర్‌లో లాల్‌చౌక్‌లో త్రివర్ణ పతాకం ఎగురవేయడంలో 134రోజులలో 4084 కిలోమీటర్ల మేర సాగిన రాహుల్‌గాంధీ జోడో యాత్ర ముగిసింది.
- ప్రముఖ హిందీ న్యూస్ చానల్ ఆజ్‌తక్ యూట్యూబ్ చానల్ రికార్డులకెక్కింది. 5 కోట్ల మంది సబ్‌స్క్రైబర్లతో ప్రపంచంలోనే ఆ ఘనత సాధించిన తొలి చానల్‌గా అవతరించింది.
- రాష్ట్రపతి భవన్‌లోని మొఘల్ గార్డెన్స్ పేరును "అమృత్ ఉద్యాన్"గా మార్చారు.



- ఇటీవల నాబార్డ్ విడుదల చేసిన నివేదికలో హెక్టారు కు 4,527 కిలోల దిగుబడితో పంజాబ్ తొలిస్థానం లో ఉండగా 3,891 కిలోలతో హర్యానా రెండో స్థానంలో ఉన్నది. 3,483 కిలోలతో తెలంగాణ మూడో స్థానంలో నిలిచింది.
- దేశ ఆర్థిక వ్యవస్థ వృద్ధిరేటు (జిడిపి) 2022-23లో 7శాతంగా 23.24లో 6.8శాతంగా ఆర్థిక సర్వే అంచనా వేసింది.
- శ్రీహరికోటలోని సతీశ్ ధావన్ స్పేస్ సెంటర్ నుంచి ప్రయోగించిన ఎస్ఎస్ఎల్‌వీ డీ2 రాకెట్ విజయవంతంగా నింగిలోకి దూసుకెళ్లింది. ఈఓ ఎస్-07, జానుస్ -1, ఆజాదీశాట్-2 అనే మూడు ఉపగ్రహాలను నిర్దేశిత కక్ష్యలోకి ప్రవేశ పెట్టింది. ఎస్ ఎస్ ఎల్‌వీ డీ2 కక్ష్యలోకి ప్రవేశపెట్టిన 3 ఉపగ్రహాల్లో ఒక దానిని దేశ వ్యాప్తంగా 750 మంది పాఠశాల విద్యార్థినులు తయారుచేశారు.
- గర్భాశయ క్యాన్సర్ నివారణ కోసం సీరమ్ సంస్థ స్వదేశీ టీకా 'సెర్వవాక్' మార్కెట్లోకి రానుంది. రెండో డోసులు కలిగి ఉండే సీసా(వయల్) ధర రూ.2 వేలుగా నిర్ణయించారు.
- ప్రముఖ గాయని వాణీ జయరాం(77) చెన్నైలో తుదిశ్వాస విడిచారు. వాణీ జయరాం అసలు పేరు కలైవాణి. 19 భాషల్లో 10 వేలకు పైగా పాటలు పాడారు. ఇటీవలే పద్మభూషణ్ అవార్డును ఆమెకు ప్రకటించారు.
- 2023 జనవరి 1 నాటికి భారతదేశంలో 94.50 కోట్ల మంది ఓటర్లు నమోదైనారని ఎన్నికల సంఘం ప్రకటించింది.
- ఆంధ్రప్రదేశ్ సహా 12రాష్ట్రాలు, ఒక కేంద్రపాలిత ప్రాంతానికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నూతన గవర్నర్లను నియమించారు.
- దేశంలో అంతరించిపోయిన చీతాల పునరుద్ధరణ కార్యక్రమంలో భాగంగా గతేడాది సెప్టెంబర్‌లో 8 చీతాలు ఆఫ్రికాలోని నమీబియా నుంచి మధ్యప్రదేశ్ లోని కూనో నేషనల్ పార్కుకు వచ్చాయి.
- శివసేన పేరు, ఆ పార్టీ గుర్తైన విల్లు బాణాన్ని ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే వర్గానికి కేటాయించారు.
- కర్ణాటకలోని బెంగళూరులో ఏరో ఇండియా-2023 ప్రదర్శన ప్రారంభమైంది.
- ఢిల్లీ మేయర్ పీఠాన్ని ఆప్ చేజిక్కించుకొన్నది. ఆప్ అభ్యర్థి షెల్లీ ఒబెరాయ్ బీజేపీ అభ్యర్థి రేఖా గుప్తాపై 34 ఓట్ల తేడాతో ఘన విజయం సాధించారు.
- కొత్త జాతీయ విద్యా విధానం ప్రకారంఆరేళ్లు నిండిన వారికే ఒకటో తరగతిలో ప్రవేశాలు కల్పించేలా నిబంధనలు రూపొందించాలని అన్ని రాష్ట్రాలకు కేంద్రం ఆదేశాలు జారీ చేసింది.
- అసోం రాష్ట్ర నూతన గవర్నర్‌గా గులాబ్‌చంద్ కటారియా ప్రమాణస్వీకారం చేశారు.
- ప్రభుత్వ మేధోసంస్థ నీతిఆయోగ్ కొత్త సీఈవోగా మాజీ ఐఏఎస్ అధికారి, తెలుగు వ్యక్తి బీవీఆర్ సుబ్రమణ్యం నియమితులయ్యారు.
- వైద్య కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే 'నీట్' రాజ్యాంగ బద్ధతను తమిళనాడు సర్కారు సుప్రీం కోర్టులో సవాల్ చేసింది.
- మేఘాలయా రాష్ట్ర నూతన గవర్నర్‌గా ఫగూ చౌహాన్ ప్రమాణస్వీకారం చేశారు.
- సిక్కుల పుణ్యక్షేత్రాల సందర్శనకు ఏప్రిల్ 5న 'గురుకృప యాత్ర' పేరుతో ప్రత్యేక రైలు నడుపనున్నట్లు దక్షిణ రైల్వే తెలిపింది.
- ఎన్నికల సంఘంలో కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ), ఎన్నికల కమిషనర్ల (ఈసీ) నియామకాలను ప్రధానమంత్రి, లోక్‌సభలో ప్రతిపక్ష నేత, దేశ ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) సభ్యులుగా ఉన్న కమిటీనే చేపట్టాలని ఆదేశించింది. ఈ త్రిసభ్య కమిటీ చేసిన సిఫారసుల మేరకు సీఈసీ, ఈసీలను రాష్ట్రపతి మాత్రమే నియమించాలని స్పష్టం చేసింది. పార్లమెంట్‌లో కొత్త చట్టం తీసుకొచ్చే వరకు ఈసీల నియామకాలు ఇలాగే జరగాలని ఆదేశించింది.
- ఉత్తరప్రదేశ్‌లోని కటార్నియా ఘాట్ వైల్డ్‌లైఫ్ సాంక్చ్యువరీలో అత్యంత అరుదైన తెలుపు రంగు జింకపిల్ల కనిపించింది.
- త్రిపుర ముఖ్యమంత్రిగా బీజేపీ సీనియర్ నాయకుడు మాణిక్ సాహా వరుసగా రెండోసారి ప్రమాణ స్వీకారం చేశారు.
- నాగాలాండ్ ముఖ్యమంత్రి గా నైఫియు రియో ప్రమాణస్వీకారం చేశారు.
- మేఘాలయ రాష్ట్రంలో MDA (మేఘాలయ డెమొక్రటిక్ అలయన్స్) ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ముఖ్యమంత్రిగా నేషనల్ పీపుల్స్ పార్టీ చీఫ్ కాన్రాడ్ సంగ్మా ప్రమాణస్వీకారం చేశారు.



- లక్ష్యాన్ని కచ్చితంగా ఛేదించే బ్రహ్మోస్ సూపర్ సోనిక్ క్షిపణిని భారత నావికా దళం విజయవంతంగా పరీక్షించింది.
- కాలం తీరిన ఉపగ్రహం మేఘా ట్రోపిక్-1ను సురక్షితంగా భూమి పైకి తీసుకువచ్చి పసిఫిక్ మహాసముద్రంలో కూల్చివేసామని ఇస్రో శాస్త్రవేత్తలు ప్రకటించారు.
- ఇంటర్నేషనల్ బుకర్ ప్రైజ్ 2023 పరిశీలనకు గాను తమిళ నవల 'ఫైర్' ఎంపికైంది. దీనిని పెరు మాళ్ మురుగన్ రచించారు. అనిరుద్ధన్ వాసుదేవన్ దీనిని ఆంగ్లంలోకి అనువదించారు.
- 2030 నాటికి స్పేస్ టూరిజాన్ని అందుబాటులోకి తీసుకొచ్చే దిశగా ఇస్రో చర్యలు తీసుకొంటున్నదని ఇస్రో చైర్మన్ ఎస్ సోమనాథ్ తెలిపారు. ఇందుకు ఒక్కో పర్యాటకుడి నుంచి ఇస్రో రూ.6కోట్లు వసూలు చేయనున్నది.




- ఆర్ఆర్ఆర్ సినిమాలోని నాటు నాటు' పాటకు ఒరిజినల్ సాంగ్ కేటగిరీలో, ది ఎలిఫెంట్ విస్పరర్స్ అనే షార్ట్ ఫిల్మ్‌కు బెస్ట్ డాక్యుమెంటరీ ఫీచర్ ఫిల్మ్ విభాగంలో ఆస్కార్ అవార్డు లభించింది.
- పార్టీలో అంతర్గత కలహాలు చెలరేగితే వెంటనే బలపరీక్షకు ఆదేశించరాదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఈ విషయంలో ఒకటికి రెండుసార్లు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని గవర్నర్‌కు సూచించింది. ప్రభుత్వం కుప్పకూలే ఎలాంటి చర్యలకు గవర్నర్లు పాల్పడరాదని, ఇది ప్రజాస్వామ్యానికి మంచిది కాదని సుప్రీం వ్యాఖ్యానించింది.
- భారత్‌లో విదేశీ న్యాయవాదులు, న్యాయ సంస్థలు ప్రాక్టీస్ చేసుకునేందుకు అనుమతించాలని బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (బీసీఐ) నిర్ణయించింది.
- ఆస్ట్రేలియాకు చెందిన డియాకిన్ విశ్వవిద్యాలయం తన మొదటి విదేశీ క్యాంపస్‌ను గుజరాత్‌లోని గిఫ్ట్ సిటీలో ప్రారంభించింది.
- కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీని ప్రధాని మోదీ ఇంటిపేరుపై వివాదాస్పద వ్యాఖ్యల కేసులో గుజరాత్ సూరత్ కోర్టు దోషిగా తేల్చి రెండేండ్లు జైలు శిక్ష విధించింది. కర్ణాటకలో 2019 లోక్‌సభ ఎన్నికల ప్రచారం సందర్భంగా రాహుల్ ఈ విమర్శలు చేశారు.
- రాష్ట్రపతి భవన్‌లో పద్మ పురస్కారాల ప్రదానోత్సవంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్మ అవార్డులను అందజేశారు. కర్ణాటక మాజీ సీఎం ఎస్ఎమ్ కృష్ణ, పారిశ్రామిక వేత్త కుమార్ మంగళం బిర్లా, నేపథ్య గాయకుడు సుమన్ కళ్యాణ్ పూర్, ఆధ్యాత్మిక వేత్త కమలేశ్ డి.పటేల్ మొద లైన వారు ఈ పురస్కారాలు స్వీకరించారు. జనవరి లో కేంద్ర ప్రభుత్వం 2023 సంవత్సరానికి గాను తొమ్మిది మందికి పద్మభూషణ్, 91 మందికి పద్మ అవార్డులు ప్రకటించిన విషయం తెలిసిందే.
- ఓటర్ కార్డుతో ఆధార్‌కార్డు లింక్ చేసే సమయాన్ని కేంద్రం ఏప్రిల్ 1, 2023 నుంచి మార్చి 31, 2024 వరకు పెంచింది.
- భారత అంతరిక్ష పరిశోధన సంస్త ఇస్రో(ISRO) ప్రయోగించిన ఎల్‌వీఎం-3 వాహక నౌక వన్‌వెబ్‌కు చెందిన 36 ఉపగ్రహాలను విజయవంతంగా నిర్దేశిత కక్షలోనికి ప్రవేశపెట్టింది. తిరుపతి జిల్లాలోని అంతరిక్ష పరిశోధన కేంద్రం షార్ నుంచి ఈ ప్రయోగాన్ని నిర్వహించారు.
- తమిళనాడులో అన్నాడీఎంకే పార్టీ పగ్గాలను మాజీ సీఎం ఎడప్పాడి పళనిస్వామి పూర్తిస్థాయిలో అందుకున్నారు.
- ప్రజలకు ఆరోగ్య హక్కు కల్పిస్తూ రాజస్థాన్ ప్రభుత్వం నూతనంగా రైట్ టు హెల్త్ చట్టం తీసుకొచ్చింది
- 17వ ప్రవాసీ భారతీయ దివస్ 2023 సదస్సు జనవరి 8 నుండి 10 వరకు మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌లో జరిగింది. దర్శన్‌సింగ్ దలీవాల్‌కు ప్రవాసీ భారతీయ సమ్మిన్-2023 అవార్డు ప్రదానం చేసారు.






- ఉత్తరాఖండ్‌లోని ఆద్యాత్మిక కేంద్రం జోషీమఠ్‌లో భూమి కుంగిపోవటంతో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు.
- భారతదేశంలో మొదటి పూర్తి డిజిటల్ బాంకింగ్ రాష్ట్రంగా కేరళ నిలిచింది.
- ప్రపంచంలోనే మొదటి తాళపత్ర గ్రంథాల మ్యూజియంకేరళలోని తిరువనంతపురంలో ప్రారంభించారు.
- చెల్లింపుల మోసాలు ఫిర్యాదులపై నమోదుకు ఆర్‌బిఐ 'దక్ష్'ను రూపొందించింది.
- మొదటి యాంటీ సబ్ మెరైన్ వార్‌ఫేర్ 'అర్నాలా'ను చెన్నైలో ఆవిష్కరించారు.
- 74వ గణతంత్ర వేడుకలకు ఈజిప్టు అధ్యక్షుడు అబ్దుల్ ఫతే అల్ సిసి ముఖ్య అతిధిగా విచ్చేసారు.
- లడక్‌లోని యామాత్సో సరస్సు తొలి బయోడైవర్సిటీ వారసత్వ ప్రదేశంగా ప్రకటింపబడింది.
- దేశీయ మొబైల్ ఆపరేటింగ్ సిస్టమ్స్ భారోస్ ( భారత ఓఎస్)ను ఐఐటి మద్రాసు రూపొందించింది.
- 18 ఏళ్లకే భారత్‌లో కమర్షియల్ పైలట్ లైసెన్స్ పొందిన అతి పిన్న వయస్కురాలిగా సాక్షి కొచ్చర్ రికార్డు సృష్టించింది. అంతకు ముందు 19 ఏళ్ల వయసులో మహిళా పైలట్ మైత్రీ పటేల్ సాధించిన రికార్డును సాక్షి తిరగరాసింది. సాక్షి, మైత్రీ ఇద్దరూ కెప్టెన్ ఏడీ మాణెక్ వద్దే శిక్షణ పొందడం విశేషం.
- దేశం లోని ఐదు రాష్ట్రాల్లో కొత్తగా పది అణు రియాక్టర్ల ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. కర్ణాటక, హర్యానా, మధ్యప్రదేశ్, ఉత్తర ప్రదేశ్, రాజస్థాన్‌లో వీటిని ఏర్పాటు చేస్తారు. కర్ణాటకలోని కైగా, మధ్యప్రదేశ్‌లోని చుట్కా, ఉత్తర ప్రదేశ్‌లోని గోరఖ్‌పూర్ అణు విద్యుత్ ప్లాంట్‌లలో రెండు చొప్పున అణు రియాక్టర్లు, రాజస్థాన్‌లోని మహిబన్‌స్వారా న్యూక్లియర్ పవర్ ప్లాంట్‌లో నాలుగు అణు రియాక్టర్లు ఏర్పాటు చేస్తారు.
- పునర్వినియోగ రాకెట్ రీయూజబుల్ లాంచ్ వెహికిల్ అటానమస్ ల్యాండింగ్ మిషన్ (ఆర్ఎల్‌వీఎల్‌ఈఎక్స్) పరీక్ష విజయవంతంగా పూర్తిచేసినట్టు ఇస్రో ప్రకటించింది. కర్ణాటకలోని చిత్రదుర్గ్‌లోని ఏరోనాటికల్ టెస్ట్ రేంజ్ (ఏటీఆర్) నుంచి చినూక్ హెలికాప్టర్ ద్వారా ఆర్ఎల్‌వీని సముద్రమట్టానికి 4.5 కిలోమీటర్ల ఎత్తుకు తీసుకెళ్లి వదిలిపెట్టగా, టెస్టు రేంజ్‌లోని రన్‌వేపై అది సురక్షితంగా దిగింది.
- ఆసియాలోనే అత్యంత సంపన్న వ్యక్తిగా (ప్రపంచంలో తొమ్మిదవ స్థానం) ముఖేష్ అంబానీ అగ్రస్థానం దక్కించుకున్నాడు.
- కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఢిల్లీలోని రాంలీలా మైదానంలో రైతులు, వ్యవసాయ కూలీలు, కార్మికులు ట్రేడ్ యూనియన్స్ ఆధ్వర్యంలో మజ్దూర్ కిసాన్ సంఘర్ష్ ర్యాలీ నిర్వహించారు.
- ప్రాజెక్ట్ టైగర్ 50 ఏళ్ల ప్రస్థానంలో భాగంగా ప్రధాని నరేంద్ర మోదీ బండిపూర్ టైగర్ రిజర్వ్ సందర్శించారు.
- షెడ్యూల్ టైమ్‌లో లోక్‌సభలో 34 శాతం, రాజ్యసభలో 24 శాతం మాత్రమే కార్యకలా పాలు సాగాయి. మేధోసంస్థ పీఆర్ఎస్ లెజిస్లేటివ్ రిసెర్చ్ వివరాల ప్రకారం.. లోక్‌సభ మొత్తం 133.6 గంటలు పని చేయాల్సి ఉండగా, 45 గంటలు మాత్రమే పని చేసింది. రాజ్యసభ 130 గంటలకు 31 గంటలే పని చేసింది.
- 1823లో మొదలైన అస్సాం టీ 200 ఏళ్లు పూర్తి చేసుకోబోతుంది. అస్సాంలో ప్రతీ ఏడాది 700 మిలియన్ టీ ఉత్పత్తి అవుతోంది. ప్రపంచంలోనే తేయాకు ఉత్పత్తిలో భారత్ రెండో స్థానంలో ఉంది.
- భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈశాన్య రాష్ట్రం అస్సాం పర్యటనలో తేజ్ పూర్ ఎయిర్ ఫోర్స్ స్టేషన్‌లో సుఖోయ్-30 యుద్ధ విమానంలో ప్రయాణించారు.
- ఈశాన్య రాష్ట్రం అస్సాం సంప్రదాయ నృత్యమైన బిహూ డ్యాన్స్ గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో స్థానం దక్కించుకుంది. ఒకే వేదికపై 11,304 మంది కళాకారులు, నృత్యకారులు బిహూ నృత్యాన్ని ప్రదర్శించి చరిత్ర సృష్టించారు.
- ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ నేతృత్వంలోని ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్)కి జాతీయ హోదా కల్పిస్తూ ఎన్నకల సంఘం ప్రకటన విడుదల చేసింది. ఎన్సీపీ, తృణమూల్ కాంగ్రెస్, సీపీఐకి ఇప్పటి వరకు కొనసాగిన జాతీయ పార్టీ హోదాను తొలగించింది. ఈసీ తాజా నిర్ణయం తర్వాత ప్రస్తుతం దేశంలో కాంగ్రెస్, బీజేపీ, సీపీఎం, బీఎస్పీ, ఎన్పీపీ, ఆప్ జాతీయ పార్టీలుగా ఉన్నాయి.
- సూరత్ కోర్టు రెండేళ్ల శిక్ష విధించడంతో వయనాడ్ ఎంపీగా రాహుల్ గాంధీపై అనర్హత వేటు పడింది.
- జనాభాలో చైనాను భారత్ అధిగమించింది. 142.86 కోట్ల జనాభాతో ప్రపంచంలోనే తొలి స్థానంలో నిలిచింది. ప్రపంచంలోని దాదాపు 200 దేశాల్లో 804.5 కోట్ల మంది నివసిస్తున్నట్టు ఐక్యరాజ్యసమితికి చెందిన యునైటెడ్ నేషన్స్ పాపులేషన్ ఫండ్ తెలిపింది. 142.86 కోట్ల జనాభాతో భారత్ తొలి స్థానంలో ఉన్నట్టు వెల్లడించింది. భారత్ కంటే దాదాపు 29 లక్షల తక్కువ జనాభాతో చైనా (142.57 కోట్లు) రెండో స్థానంలో ఉంది. ఈ మేరకు జనాభా అంచనాలకు సంబంధించి 'స్టేట్ ఆఫ్ వరల్డ్ పాపులేషన్ రిపోర్టు-2023' పేరిట ఓ నివేదికను విడుదల చేసింది. గడిచిన ఏడాదిలో భారత్ జనాభాలో 1.56 శాతం








పెరుగుదల నమోదైనట్టు లెక్కగట్టింది. భారత్‌లోని మొత్తం జనాభాలో 68 శాతం 15-64 ఏళ్ల మధ్యవారేనని నివేదిక తెలిపింది. 15-24 మధ్య వయస్కులైన యువత జనాభా 21.5 కోట్లని వెల్లడించింది. సంతానోత్పత్తి రేటు సగటున 2గా లెక్కగట్టింది. ప్రజల సగటు ఆయుర్దాయం పురుషులకు 71 ఏళ్లుగా, మహిళలకు 74 ఏళ్లుగా తెలిపింది.


- పీఎస్ఎల్వీ ప్రయోగం విజయవంతమైంది. శ్రీహరి కోట నుంచి నింగిలోకి దూసుకెళ్లిన పోలార్ శాటిలైట్ లాంచ్ వెహికల్-సీ55 సింగపూర్‌కు చెందిన రెండు ఉపగ్రహాలను అనుకున్న కక్ష్యలోకి ప్రవేశపెట్టింది.
- బాలిస్టిక్ క్షిపణి ఇంటర్‌సెప్టార్ టెస్ట్‌ను భారత్ విజయవంతంగా పరీక్షించింది. తొలిసారి సముద్ర ప్రాంతంలో నౌకపై ఈ పరీక్షను చేపట్టింది.
- లైంగిక వేధింపులకు పాల్పడిన భారత రెజ్లింగ్ ఫెడరేషన్ చీఫ్ బ్రిజ్ భూషణ్‌ను అరెస్ట్ చేయాలంటూ జంతర్ మంతర్ వద్ద ధర్నా చేపట్టిన రెజ్లర్లకు పలువురు ప్రముఖులు మద్దతు ప్రకటించారు.
- పంజాబ్ మాజీ సీఎం ప్రకాశ్‌సింగ్ బాదల్(95) మొహాలీలో కన్ను మూశారు.
- ఢిల్లీ మేయర్‌గా ఆమ్ ఆద్మీ పార్టీ(ఆప్)కి చెందిన షెల్లీ ఒబెరాయ్ ఎన్నికయ్యారు
- ఆజ్‌తక్ న్యూస్ చానల్ దేశంలోనే మొదటిసారిగా ఏఐ టెక్నాలజీతో పనిచేసే యాంకర్ (సనా)ను ప్రవేశపెట్టింది.
- ఈశాన్య రాష్ట్రం మణిపూర్ హింసాత్మకంగా మారింది. మైటిస్ వర్గానికి గిరిజన హోదా ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తూ గిరిజన గ్రూపులు చేస్తున్న ఆందోళన వల్ల 8 జిల్లాలో భయానక పరిస్థితులు నెలకొన్నాయి. ఈ హింసాత్మక ఘటనలపై బాక్సర్ , రాజ్యసభ మాజీ సభ్యురాలు మేరీ కోమ్ 'నా రాష్ట్రం మణిపూర్ మండిపోతోంది. దయచేసి సాయం చేయండి' అంటూ ట్విట్టర్ ద్వారా కేంద్రాన్ని కోరారు
- వరుసగా ఏడు నెలలుగా భారత్‌కు అత్యధికంగా ముడి చమురు ఎగుమతి చేస్తున్న దేశంగా రష్యా నిలిచింది. భారత్ దిగుమతి చేసుకుంటున్న మొత్తం చమురులో మూడింత ఒక వంతు రష్యా నుంచే వస్తున్నది.
- జ్ఞానవాపి మసీదులో బయటపడ్డ శివలింగం ఆకారంలోని నిర్మాణం ఏ కాలం నాటిదో నిర్ధారించేందుకు శాస్త్రీయ సర్వే నిర్వహించాలని అలహాబాద్ హైకోర్టు ఆదేశించింది.
- భారత నావికాదళం ఫ్రంట్‌లైన్ గైడెడ్ మిస్సైల్ డిస్ట్రాయర్ ఐఎన్ఎస్ మోర్ముగావ్ నుంచి బ్రహ్మోస్ సూపర్‌సోనిక్ క్రూయిజ్ క్షిపణిని విజయవంతంగా పరీక్షించింది. దీన్ని భారత నావికా దళంలోని వార్‌షిప్ డిజైన్ బ్యూరోలో డిజైన్ రూపొందించగా.. మజగావ్ డాక్ షిప్‌లో తయారు చేశారు. గోవాలోని మార్ముగావ్ నౌకాశ్రయం పేరును ఈ మిస్సైల్ డిస్ట్రాయర్‌కు పెట్టారు.
- కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించింది. 224 అసెంబ్లీ స్థానాలున్న రాష్ట్ర అసెంబ్లీలో 136 స్థానాల్లో గెలుపొందింది.
- కర్ణాటక ముఖ్యమంత్రిగా సిద్ధరామయ్య చేత కర్ణాటక గవర్నర్ తావర్‌చంద్ గెహ్లాట్ ప్రమాణ స్వీకారం చేయించారు.
- బెంగాల్‌లో ఒకేసారి 36 వేల మంది ప్రైమరీ టీచర్ల ఉద్యోగాలను కోల్‌కతా హైకోర్టు రద్దు చేసింది. అపాయింట్‌మెంట్ ప్రక్రియలో సరైన విధానాలను పాటించలేదని కోర్టు చెప్పింది. ప్రైమరీ టీచర్ల రిక్రూట్మెంట్‌లో జరిగిన అవినీతి బెంగాల్ చరిత్రలోనే అతిపెద్దదిగా పేర్కొంటున్నారు.
- మాజీ ప్రధాని ఇందిరా గాంధీ హత్య అనంతరం 1984 సిక్కు వ్యతిరేక అల్లర్లలో నిందితుడిగా కాంగ్రెస్ నేత జగదీశ్ టైట్లర్‌పై సీబీఐ శనివారం ఢిల్లీ రౌస్ కోర్టులో చార్జిషీట్ దాఖలు చేసింది.
- రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తాజాగా రూ. 2000 నోట్లను ఉపసంహరించుకోనున్నట్లు ప్రకటించింది. 2016 లో రూ.500, రూ.1000 నోట్ల రద్దు తర్వాత ఆర్బీఐ రూ. 2 వేల నోట్లు తీసుకొచ్చింది.
- దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు, కొలీజియం వ్యవస్థపై వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తున్న కేంద్ర న్యాయశాఖ మంత్రి కిరణ్ రిజిజుపై వేటు పడింది. న్యాయశాఖ బాధ్యతల నుంచి ఆయన్ను తప్పించి, కేంద్ర భూవిజ్ఞాన శాఖకు మార్చారు.
- యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ) నూతన చైర్మన్‌గా మనోజ్ సోనీ బాధ్యతలు స్వీకరించారు.
- అసోంలో 'లేడీ సింగం'గా పేరొందిన మహిళా ఎస్సై జున్ మోనీ రభా రోడ్డు ప్రమాదంలో దుర్మరణం పాలయ్యారు.
- మణిపూర్‌లో కుకీ తెగ ప్రజలు అధికంగా ఉన్న జిల్లాల్లో ప్రత్యేక పరిపాలన వ్యవస్థ ఏర్పాటు చేయడం కుదరదని ముఖ్యమంత్రి బిరేన్ సింగ్ స్పష్టం చేశారు.
- సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సీబీఐ) నూతన డైరెక్టర్‌గా ప్రవీణ్ సూద్‌ను కేంద్రం ఎంపిక చేసింది. ప్రస్తుతం ఈయన కర్ణాటక డీజీపీగా ఉన్నారు.
- ప్రధాని మోదీ అధ్యక్షతన ఢిల్లీ ప్రగతిమైదాన్‌లో నీతి ఆయోగ్ సమావేశం జరిగింది. వికాసభారత్ @ 2047 అన్న థీమ్‌తో ఈసారి నీతిఆయోగ్ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. 2047 నాటికి భారత్ ను పూర్తిగా అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ఆరోగ్యం, నైపుణ్యాభివృద్ధి, మహిళా సాధి కారత, మౌలిక సదుపాయాల కల్పన వంటి పలు అంశాలపై చర్చించారు. దీంతోపాటు జీ20 సర్వసభ్య సమావేశం, నిర్వహణ ఆర్థిక వృద్ధి, తదితర అంశాలపై ప్రధాని ప్రస్తావించారు.
- దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన నీతి ఆయోగ్ సమావేశానికి 11 మంది సీఎంలు గైర్హాజరు అయ్యారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ ఏకపక్ష నిర్ణయాలు, ప్రతిపక్ష పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్ర ప్రభుత్వాలపై కక్షసాధింపు చర్యలను వ్యతిరేకిస్తూ ప్రతిపక్ష పార్టీల సీఎంలు సమావేశానికి దూరంగా ఉన్నారు.
- త్రిపుర రాష్ట్ర టూరిజం అంబాసిడర్‌గా భారత క్రికెట్ టీం మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీని నియమించారు.
- 2022-23 ఆర్థిక సంవత్సరంలో తమిళనాడు జీఎస్‌డీపీ రూ.24.8 లక్షల కోట్లు, కర్ణాటక జీఎస్‌డీపీ రూ.22.4 లక్షల కోట్లు, తెలంగాణ జీఎస్‌డీపీ రూ.13.3 లక్షల కోట్లు, ఆంధ్రప్రదేశ్ జీఎస్‌డీపీ రూ.13.2 లక్షల కోట్లు, కేరళ జీఎస్‌డీపీ రూ.10 లక్షల కోట్లు ఉన్నది. దేశ జీడీపీలో దక్షిణాది రాష్ట్రాల వాటా 30 శాతం ఉన్నది.
- 2022-23 ఆర్థిక సంవత్సరం లెక్కల ప్రకారం. తలసరి ఆదాయంతో దక్షిణాది రాష్ట్రాల్లో రూ.2,65,623తో కర్ణాటక రెండో స్థానంలో , తమిళనాడు రూ.2,41,131, కేరళ రూ.2,30,601 తలసరి ఆదాయంతో మూడు, నాలుగో స్థానంలో ఉన్నాయి. ఈ దక్షిణాది రాష్ట్రాలన్నీ జాతీయ సగటు రూ.1,50,007 కంటే ఎకువ తలసరి ఆదాయాన్ని కలిగి ఉన్నాయి.
- మహారాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న స్వచ్ఛ్ ముఖ్ అభియాన్ స్కీమ్‌లో భాగంగా సచిన్‌ను స్మైల్ అంబాసిడర్‌గా నియమించారు. దంత ఆరోగ్యంపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఇండియన్ డెంటల్ అసోసియేషన్ దేశవ్యాప్తంగా స్వచ్ఛ ముఖ్ అభియాన్ కార్యక్రమాన్ని చేపట్టింది.
- ఒడిశాలోని ఏపీజే అబ్దుల్ కలాం ద్వీపం నుంచి జరిపిన మధ్య-శ్రేణి బాలిస్టిక్ క్షిపణి అగ్ని-1 పరీక్ష విజయవంతమైంది.
- ఆడ పిల్లల జననాలను ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం 'మిషన్ శక్తి' కింద 'ప్రధానమంత్రి మాతృత్వ వందన యోజన (పీఎంవీవై)' పథకాన్ని రూపొందించింది. ఈ పథకం కింద రెండోసారి గర్భం దాల్చినప్పుడు ఆడపిల్ల పుడితే వారికి రూ.6000 ఆర్థిక సాయంగా అందుతుంది. 2022 ఏప్రిల్ నుంచే ఈ పథకాన్ని వర్తింపజేయనున్నట్లు కేంద్రం ప్రకటించింది.
- ప్రపంచంలోని 100 అత్యధిక కాలుష్య నగరాల్లో 65 నగరాలు భారత్‌లోనే ఉన్నట్టు స్విట్జర్లాండ్‌కు చెందిన ఎయిర్ క్వాలిటీ టెక్నాలజీ కంపెనీ ఐక్యూఎయిర్ ప్రకటించింది. ప్రపంచ వాయు నాణ్యత నివేదక 2022లో ప్రపంచంలోనే నాలుగో అత్యంత కలుషిత నగరంగా, రెండో అత్యంత కలుషిత రాజధానిగా ఢిల్లీ ఉన్నది. ప్రపంచంలోని 20 అత్యంత కాలుష్య ప్రాంతాల్లో మహారాష్ట్రలోని భీవండి 3వ స్థానం, 4వ స్థానంలో ఢిల్లీ, 6వ స్థానంలో దర్భంగ, 7వ స్థానంలో అసోపూర్ ఉన్నాయి.
- దేశంలో తొలితరం మహిళా ఇంగ్లిష్ న్యూస్ యాంకర్లలో ఒకరైన గీతాంజలి అయ్యర్ కన్నుమూశారు.

సూర్య



- మహిళా రెజర్లు దాఖలు చేసిన లైంగిక వేధింపుల ఆరోపణల కేసులో బీజేపీ ఎంపీ, భారత రెజ్లింగ్ సమాఖ్య అధ్యక్షుడు బ్రిజ్ భూషణ్‌కు ఢిల్లీ కోర్టు సమన్లు జారీ చేసింది.
- ఇండియన్ రైల్వేస్ తయారు చేస్తున్న వందే భారత్ రైళ్ల ఇప్పటివరకు తెలుపు, నీలం రంగులో ఉండేవి. ఇకనుంచీ రైళ్ల కలర్‌ను కాషాయంలోకి మారుస్తున్నారు.
- భారత్ ఆతిథ్యంలో షాంఘై సహకార సంస్థ సదస్సు వర్చువల్ విధానంలో జరుగనుంది.
- కేంద్ర ఎన్నికల సంఘం కొత్తగా ఆన్‌లైన్ పోర్టల్‌ను ప్రారంభించింది. ఇకపై ఇందులోనే రాజకీయ పార్టీలు తమ ఆర్థిక వివరాలను వెల్లడించాలి.
- జి-20 సదస్సు మూడవ ముఖ్యమైన సమావేశం జూన్ 9 నుండి జూన్ 16 వరకు 8 రోజుల పాటు జరగనున్న సదస్సుకు కర్ణాటకలోని ప్రపంచ వారసత్వ ప్రదేశం హంపి వేదిక కానుంది. ఈ సదస్సుతో విజయనగర సామ్రాజ్య నిర్మాణ శైలిని, విజయనగర సామ్రాజ్య వైభవాన్ని ప్రపంచానికి పరిచయం చేయడానికి హంపిలో ఈ సదస్సు నిర్వహిస్తారు.
- 2023 జూన్ నెలలో దక్షిణ భారతదేశంలో అతి తక్కువ వర్షపాతం నమోదైంది. ఇది గత 123 ఏళ్లలో తక్కువ వర్షపాతం అని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు.
- రోడ్డు భద్రతకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. N2, N3 కేటగిరీలకు చెందిన ట్రక్కుల క్యాబిన్‌లలో ఏసీలను తప్పనిసరి చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.
- బహుభార్యత్వంపై నిషేధం విధించనున్నట్లు అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ వెల్లడించారు.







- అబుదాబిలో ఐఐటీ- ఢిల్లీ క్యాంపస్ ఏర్పాటు కానుంది. ఈ మేరకు కేంద్ర విద్యాశాఖ, అబుధాబి ఎడ్యుకేషన్ అండ్ నాలెడ్జ్ డిపార్ట్‌మెంట్ మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది.
- ఒడిశా ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ దేశంలో అత్యధిక కాలం ముఖ్యమంత్రి పదవిలో కొనసాగిన రెండో వ్యక్తిగా రికార్డు సృష్టించారు. అత్యధిక కాలం ముఖ్యమంత్రిగా పనిచేసిన రికార్డు ఇప్పటికీ సిక్కిం మాజీ ముఖ్యమంత్రి పవన్ కుమార్ చామ్లింగ్ పేరిటే ఉన్నది. ఆయన 1994 డిసెంబర్12 నుంచి 2019 మే 27 వరకు 24 ఏళ్లకుపైగా ముఖ్యమంత్రిగా పనిచేశారు. తరువాత రెండోస్థానంలో ఉన్న బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి జ్యోతిబసును వెనక్కి నెట్టి నవీన్ పట్నాయక్ ఈ ఘనత సాధించారు. ఐదోసారి ఒడిశా ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నవీన్ పట్నాయక్ 2000మార్చి 5న తొలిసారి ముఖ్యమంత్రి అయ్యారు. 23 ఏళ్ల 138 రోజులుగా ఆయన ఆ పదవిలో కొనసాగుతున్నారు. బెంగాల్ మాజీ సీఎం జ్యోతి బసు 1977 జూన్ 21 నుంచి 2000 నవంబర్ 5 వరకు 23 ఏండ్ల 137 రోజులపాటు పదవిలో కొనసాగారు. చామ్లింగ్, జ్యోతిబసు తర్వాత వరుసగా ఐదుసార్లు ముఖ్య మంత్రి అయిన మూడో నేత నవీన్ పట్నాయక్
- వారణాసిలోని జ్ఞానవాపి మసీదుకు కార్బన్ డేటింగ్ (వయసునిర్ధారణ) పరీక్షలను నిర్వహించేందుకు వారణాసి కోర్టు అంగీకరించింది.
- 'మణిపూర్‌లో మహిళలను వివస్త్రలను చేసి ఊరేగించిన ఘటన తీవ్రంగా కలచివేసిందని, ప్రజాస్వామ్య దేశంలో ఇది ఆమోదయోగ్యం కాదని హింసకు పాల్పడేందుకు మహిళలను సాధనాలుగా వాడుకో వడం ఆమోదనీయం కాదు అని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను సుప్రీంకోర్టు హెచ్చరించింది.
- కేరళ మాజీ సీఎం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత ఊమెన్ చాందీ(79) కన్నుమూశారు.
- దేశవ్యాప్తంగా ఏడు హైకోర్టుల్లో లైవ్ స్ట్రీమింగ్ ప్రారంభమైంది. అవి గుజరాత్, గువాహటి, ఒరిస్సా, కర్ణాటక, ఝార్ఖండ్, పాట్నా, మధ్యప్రదేశ్.
- మహిళలపై జరిగిన లైంగిక దాడి, హత్యా నేరాలలో 2017 నుంచి 2021 మధ్య 218 కేసులతో యూపీ మొదటి స్థానాన్ని ఆక్రమించుకుంది. దీని తర్వాతి స్థానాల్లో అస్సాం(191), మధ్యప్రదేశ్ (166), మహారాష్ట్ర (133) ఉన్నాయి.
- దేశంలో పులుల సంఖ్య గణనీయంగా పెరుగుతున్నది. 2018 లో 2,967గా ఉన్న పులుల సంతతి 2022 నాటికి 3,682కు పెరిగింది.
- హిందీని ప్రధాన భాషగా అంగీకరించే ప్రసక్తే లేదని తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ చెప్పారు.
- కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ రెండో విడత భారత్ జోడో యాత్ర షెడ్యూల్ గుజరాత్ నుంచి ప్రారంభమై ఈశాన్య రాష్ట్రం మేఘాలయాలో ముగుస్తుంది. 2022 సెప్టెంబర్ 7న రాహుల్ గాంధీ తొలి విడత భారత్ జోడో యాత్ర కన్యాకుమారిలో ప్రారంభమై 2023 జనవరి 30న శ్రీనగర్‌లో ముగిసింది. 12 రాష్ట్రాలు, రెండు కేంద్ర పాలిత ప్రాంతాల్లో 130 రోజుల పాటు 3970 కిలోమీటర్ల మేర జోడో యాత్ర సాగింది.
- కేరళలో ఆర్థిక సంక్షోభం నెలకొన్నట్లు ఆ రాష్ట్ర సీఎం పినరయి విజయన్ పేర్కొన్నారు.
- దేశంలో పులలసంఖ్య పెరిగిందని కేంద్రం తెలిపింది. 2006లో 1,411 పులులు ఉండగా, 2022 నాటికి ఈసంఖ్య 3,682కు పెరిగిందని వెల్లడిం చింది.
- భారతదేశపౌరుల వ్యక్తిగత డాటా రక్షణ కోసం ప్రభుత్వం తీసుకొచ్చిన 'డిజిటల్ పర్సనల్ డాటా ప్రొటెక్షన్ బిల్లు-2023'కు లోక్‌సభ ఆమోదం లభించింది.
- గత మూడు నెలలకు పైగా మణిపూర్‌లో కొనసాగుతున్న హింసాకాండపై సుప్రీంకోర్టు కమిటీని నియమించింది. ఈ కమిటీకి జమ్ముకశ్మీర్ హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గీతా మిట్టల్ నేతృత్వం వహిస్తారని, బాంబే హైకోర్టు మాజీ జడ్జి జస్టిస్ శాలిని పీ జోషి, ఢిల్లీ హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ ఆశా మీనన్ సభ్యు లుగా ఉంటారని సీజేఐ జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం పేర్కొ న్నది.
- భారత నౌకాదళంలోకి కొత్త యుద్ధనౌక వింధ్యగిరి చేరనున్నది.
- .కేంద్ర ప్రభుత్వం నెహ్రూ మెమోరియల్ మ్యూజియం అండ్ లైబ్రరీ (ఎన్ఎంఎంఎల్) పేరును ప్రధాన మంత్రి మ్యూజియం అండ్ లైబ్రరీగా మార్చడంపై కాంగ్రెస్ ఎంపీ రాహుల్‌గాంధీ ఆగ్రహం వ్యక్తపరచారు.
- ప్రధాని మోదీ స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో ప్రకటించిన 'విశ్వకర్మ' పథకం కోసం రూ.13 వేల కోట్లకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. చేతివృత్తి కళాకారులకు రాయితీపై 5శాతం వడ్డీరేటుతో రుణాలు ఇవ్వనున్నట్లు కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు.
- కోర్టుల్లో కేసుల విచారణ, తీర్పుల్లో మహిళల ప్రస్తావనలో ఉపయోగించాల్సిన పదాలు, వ్యాఖ్యలకు సంబంధించి 'హ్యాండ్‌బుక్ ఆన్ కంబాటింగ్ జెండర్ స్టీరియోటైప్స్' పేరిట 30 పేజీల పుస్తకాన్ని సీజేఐ జస్టిస్ డీవై చంద్రచూడ్ ఆవిష్కరించారు.
- దేశంలోనే తొలిసారిగా 3డీ ప్రింటెడ్ పోస్టాఫీసును బెంగుళూరులో ప్రారంభించారు.
- 23 ఆగస్టు 2023 సాయంత్రం గం.6.04ని॥లకు చంద్రునిపై విక్రమ్ లాండర్ విజయవంతంగా దిగింది. చంద్రుడిపై విక్రమ్ ల్యాండర్ దిగిన ప్రాంతానికి శివశక్తిగా నామకరణం చేశారు. చంద్రయాన్-2 కూలిన ప్రాంతానికి తిరంగాగా పేరు పెట్టారు. ఆగస్టు 23వ తేదీని ఇక నుంచి నేషనల్ స్పేస్ డేగా సెలబ్రేట్ చేసుకోనున్నట్లు ప్రధాని మోదీ తెలిపారు.




- పీఎస్ఎల్ వీసీ-57 వాహకనౌక ద్వారా ఆదిత్య ఎల్-1ను ఇస్రో విజయవంతంగా నింగిలోకి పంపింది. (సెప్టెంబర్2న) ఈ మిషన్ ద్వారా సూర్యుడి కరోనాపై పరిశోధనలు జరుపనున్నది. ఈ శాటిలైట్‌ను భూమి నుంచి 15లక్షల కిలోమీటర్ల దూరంలో ఉన్న లాంగ్రేజ్ పాయింట్-1 వద్ద కక్ష్యలో ప్రవేశపెట్టనున్నది. ఉపగ్రహం ద్వారా అతి దగ్గరి నుంచి సౌర వ్యవస్థపై నిఘా పెట్టి.. సౌర తుఫానులు, సూర్యుడి పుట్టుక, అక్కడి వాతావరణం, పరిస్థితులపై అధ్యయనం చేయనున్నది.ఈ లాగ్రాం జియన్ పాయింట్ భూమి నుంచి 1.5 మిలియన్ కిలో మీటర్ల దూరంలో ఉంది. ఆదిత్య ఎల్-1లో ఇస్రో ఏడు పేలోడ్స్‌ను పంపింది. ఇవి సూర్యుడిపై వివరంగా అధ్యయనం చేయనున్నారు. సూర్యుడిపై అధ్యయనం కోసం శాటిలైట్‌ను ప్రయోగించిన ఐదో దేశంగా భారత్ అవతరించింది. అమెరికా, జపాన్, చైనా, ఈయూల సరసన నిలిచింది.
- భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఈ ఏడాది అక్టోబర్‌లో గగన్‌యాన్ మిషన్‌ను అంతరిక్షంలోకి పంపేందుకు సిద్ధమైంది.
- కేంద్ర ఎన్నికల సంఘం ప్రచారకర్తగా సచిన్ టెండూల్కర్‌ను నియమించింది.
- మణిపూర్‌లో చెలరేగిన హింస, ఇద్దరు మహిళలను నగ్నంగా ఊరేగించిన ఘటన, ఇతర అల్లర్లకు సంబంధించి సీబీఐ దర్యాప్తు చేస్తున్న 17 కేసుల విచారణను అస్సాంకు సుప్రీంకోర్టు బదిలీ చేసింది. ఈ కేసులను వేగంగా విచారించడానికి ఎంతమంది అవసరమైతే అంత మంది జడ్జీలను నామినేట్ చేయాలని గువాహటి హైకోర్టు చీఫ్ జస్టిస్‌ను ఆదేశించింది
- గత ఏడేళ్లలో మూల్యాంకనం చేసిన 359 పక్షి జాతులలో 40 శాతం (142) క్షీణించాయని 'భారత్‌లోని పక్షుల స్థితి' పేరుతో వెలువరించిన ఈ నివేదిక వెల్లడించింది.
- కశ్మీర్ లోయలో శ్రీనగర్‌లో ఉన్న ఇందిరాగాంధీ స్మారక తులిప్ గార్డెన్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటుదక్కించుకుంది.
- చంద్రయాన్-3 మిషన్‌లో భాగంగా దక్షిణ ధ్రువంపై అడుగుపెట్టిన ప్రజ్ఞాన్ రోవర్ చంద్రుడిపై ఆక్సిజన్, సల్ఫర్ మాత్రమే కాకుండా పలు ఖనిజాలు ఉన్నట్లుగా గుర్తించింది. చంద్రుడి ఉపరితలంలో అల్యూమినియం, కాల్షియం, ఐరన్, క్రోమియం, టైటానియం, మాంగనీస్, సిలికాన్, ఆక్సిజన్ ఉన్నాయని ప్రజ్ఞాన్ రోవర్ గుర్తించింది.
- డిగ్రీ సర్టిఫికెట్స్, ప్రొవిజినల్ సర్టిఫికెట్స్‌పై విద్యార్థుల ఆధార్ నంబర్లను ముద్రించరాదని పేర్కొంటూ యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) ఉత్తర్వులు జారీచేసింది. దేశవ్యాప్తంగా అన్ని వర్సిటీలకు మార్గదర్శకాలను విడుదల చేసింది.






- దేశంలో ఏకకాలంలో లోక్‌సభ, అసెంబ్లీ, మున్సిపల్, పంచాయతీ ఎన్నికల నిర్వహణ సాధ్యాసాధ్యాలను పరిశీలించేందుకు 8 సభ్యుల ఉన్నత స్థాయి కమిటీని నియమిస్తూ కేంద్రం నోటిఫికేషన్ జారీచేసింది. మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్‌కోవింద్ నేతృత్వంలోని ఈ కమిటీలో కేంద్రహోంమంత్రి అమిత్‌షా, లోక్‌సభలో కాంగ్రెస్ పక్షనేత అధీర్ రంజన్‌చౌదరి, రాజ్యసభలో మాజీ ప్రతిపక్ష నేత గులామ్‌నబీఆజాద్, ఫైనాన్స్ కమిషన్ మాజీచైర్మన్ ఎన్‌కేసింగ్ సభ్యులుగా ఉంటారు.
- చంద్రయాన్-3, ఆదిత్య-ఎల్1 ప్రయోగాల అనంతరం ఖగోళరంగంపై అధ్యయనం చేసేందుకు ఎక్స్-రే పోలరిమీటర్ శాటిలైట్ (ఎక్స్‌పోశాట్)ను ఇస్రో ప్రయోగించనున్నది.
- దేశ రాజధాని ఢిల్లీలో ప్రతిష్ఠాత్మక జీ20 సదస్సు ఘనంగా ప్రారంభమైంది.
- కర్ణాటకలో విధులు నిర్వర్తించే బ్యాంకు ఉద్యోగులు ఇకపై కన్నడలోనే మాట్లాడాల్సి ఉంటుంది.
- దేశంలోని థర్మల్ విద్యుత్తు సంస్థలన్నీ తాము వాడే బొగ్గులో కనీసం 4 శాతం విదేశాల నుంచి దిగుమతి చేసుకోవాలంటూ కేంద్ర ప్రభుత్వం ఆదేశించింది.
- 'సనాతన ధర్మం' డెంగీ, మలేరియా లాంటిదని, దాన్ని నిర్మూలించాలని తమిళనాడు మంత్రి ఉదయ నిధి స్టాలిన్ వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి.
- పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు పాత భవనంలోనే మొద లవుతాయని, మరుసటి రోజు (సెప్టెం బర్19) నుంచి కొత్త భవనంలో నిర్వహించను న్నారు.
- ఢిల్లీలో రెండురోజుల పాటు జరిగిన జీ-20 సదస్సు ముగిసింది. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం నేపథ్యంలో విశ్వ శాంతిని కాంక్షిస్తూ జరిగిన ప్రార్థనలతో సదస్సు ముగిసినట్టు ప్రధాని నరేంద్ర మోదీ ప్రకటించారు.
- చంద్రయాన్-3 ల్యాండింగ్ వీడియోకు 80 లక్షలకు పైగా వ్యూస్ వచ్చాయని యూట్యూబ్ చీఫ్ నీల్ మోహన్ తెలిపారు.
- ఇండియాలో సుమారు 150 ఎలిఫెంట్ కారిడార్లు ఉన్నట్లు ప్రభుత్వం తెలిపింది. అత్యధికంగా పశ్చిమ బెంగాల్‌లో 26 కారిడార్స్ ఉన్నాయి.
- భారత పార్లమెంటులో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించే బిల్లు ఆమోదం పొందింది.
- భారత ప్రజాస్వామ్య చరిత్రలో మరో అధ్యాయం మొదలైంది. 75ఏళ్లుగా భారత ప్రజాస్వామ్యానికి చిరునామాగా నిలిచిన పార్లమెంటు పాత భవనానికి వీడ్కోలు పలికారు. పాతపార్లమెంట్‌ను సంవిధాన్ సదన్‌గా పిలుస్తారు. 19 సెప్టెంబరు 2023 నుంచి కొత్త భవనంలో పార్లమెంటు సమావేశాలు ప్రారంభమయ్యాయి. పార్లమెంటు ప్రత్యేక సమావేశాలు 18 సెప్టెంబరు 2023న పాత పార్లమెంటు భవనంలో ప్రారంభం కాగా, తరువాతరోజు కొత్త భవనం లోకి మారాయి. తొలి బిల్లుగా చట్ట సభలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించే నారీశక్తి వందన్ అభియాన్ బిల్లును ప్రభుత్వం ప్రవేశపెట్టింది.
- సంప్రదాయ కళలు, కళాకారుల్ని ప్రోత్సహించేందుకు రూ.13వేలకోట్లతో 'విశ్వకర్మ యోజన' పథకాన్ని ప్రధాని మోదీ ప్రారంభిం చారు.
- రామేశ్వరం సమీపంలోని మండపం సముద్రతీరంలో శాస్త్రవేత్తలు ఇటీవల కనుగొన్న కొత్త సముద్రపు సూక్ష్మజీవి(టార్డిగ్రేడ్)కి మాజీ రాష్ట్రపతి దివంగత అబ్దుల్ కలాం పేరు పెట్టారు.
- భారత హరిత విప్లవ పితామహుడు, ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త, పద్మవిభూషణ్ పురస్కార గ్రహీత ఎంఎస్ స్వామినాథన్ (98) కన్నుమూశారు.
- ఒడిసాకు చెందిన యువ వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ స్వాతీ నాయక్‌కు ప్రతిష్ఠాత్మకమైన నార్మన్ ఇ బోర్లాగ్ అవార్డు లభించింది.
- బాలీవుడ్ లెజెండరీ నటి, డ్యాన్సర్ వహీదా రెహమాన్‌కు దాదా సాహెబ్ ఫాల్కే లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ ప్రకటించారు.









- ఏషియన్ గేమ్స్‌లో భారత్ 28 స్వర్ణం, 38 రజత, 41 కాంస్య పతకాలతో 107 పతకాలను సాధించింది. 60 ఏళ్ల ఆసియా క్రీడల చరిత్రలో భారత్ కు ఇదే అత్యుత్తమ ప్రదర్శన కావడం గమనార్హం.
- దేశంలోనే అత్యంత కాలుష్య నగరంగా ఢిల్లీ కొనసాగుతోంది.
- బీహార్ రాష్ట్ర జనాభాలో దాదాపు 63 శాతం మంది ఓబీసీలు, ఈబీసీలు ఉన్నట్టు సర్వేలో తేలింది. రాష్ట్ర మొత్తం జనాభా 13.07 కోట్లు ఉండగా.. అందులో అత్యంత వెనుకబడిన తరగతుల(ఈబీసీ) వారు 36 శాతం, ఇతర వెనుకబడిన తరగతుల(ఓబీసీ) వారు 27.13శాతం ఉన్నారని నివేదిక వెల్లడించింది. ఎస్సీలు రాష్ట్ర జనాభాలో 19.65 శాతం, ఎస్టీలు 1.68శాతం మంది ఉన్నారు. అగ్రకులాల వాళ్లు 15.2శాతం ఉన్నారు. మతాల పరంగా రాష్ట్రంలో 81.99శాతం జనాభాతో హిందువులు ఉన్నారు. 17.70శాతం ముస్లింలు ఉన్నారు
- అత్యంత వేడి సంవత్సరంగా 2023 రికార్డు సృష్టించింది.
- గుజరాత్‌లో కొత్తగా నిర్మించిన ప్రపంచంలోనే




అతిపెద్ద కార్పొరేట్ ఆఫీస్ హబ్ అయిన సూరత్ డైమండ్ బోర్స్ భవనాన్ని ప్రధాని మోదీ ప్రారంభించారు. సూరత్‌లోని డైమండ్ రీసెర్చ్ అండ్ మర్కంటైల్ (డ్రీమ్) సిటీలో నిర్మించిన ఈ బిల్డింగ్ ప్రపంచంలోనే అతిపెద్ద కార్యాలయ భవనంగా గిన్నిస్ రికార్డుల్లోకి ఎక్కింది. దాదాపు రూ.3,500కోట్ల వ్యయంతో 35.54 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించిన ఈ మెగాస్ట్రక్చర్‌లో 9 గ్రౌండ్ టవర్లతో పాటు 15 అంతస్తులు ఉన్నాయి.

- క్రిమిసంహారక మందు మోనోక్రొటోఫస్‌పై కేంద్ర ప్రభుత్వం నిషేధం విధించింది. డికోఫోల్, డినోక్యాప్, మెథోమైల్‌లను కూడా నిషేధించింది.
- సిక్కింలో భారీవరదలు సృష్టించిన బీభత్సంలో చుంగ్తాంగ్ డ్యామ్ కొట్టుకుపోయింది.
- చంద్రయాన్-3 చంద్రుడిపై సాఫ్ట్ ల్యాండింగ్ అయిన ఆగస్ట్ 23ను జాతీయ అంతరిక్ష దినంగా కేంద్ర ప్రభుత్వం అధికారికంగా ప్రకటించింది.
- భారత వైమానిక దళం తూర్పు ద్వీపసముద్ర తీరప్రాంతంలో బ్రహ్మోస్ మిస్సైల్ ఎర్త్ టూ ఎర్త్ వెర్షన్‌ను విజయవంతంగా పరీక్షించింది.
- జడ్జీలు దేవుళ్లు కారని, న్యాయవాదులు, కక్షిదారులు వారి ముందు చేతులు కట్టుకొని ఒదిగి ఉండాల్సిన అవసరం లేదని కేరళ హైకోర్టు ప్రకటించింది.
- ఎన్నికల అక్రమాలను నివారించేందుకు ఎన్నికల సంఘం 'సీ విజిల్' యాప్‌ను తెచ్చింది.
- గాంధీ శాంతి పురస్కార ఎంపిక కమిటీలో మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్య నాయుడుకు స్థానం లభించింది.
- మ్యాన్‌హోల్స్ క్లీన్ చేస్తూ కార్మికుడు మరణిస్తే, 30 లక్షల నష్టపరిహారం ఇవ్వాలని సుప్రీంకోర్టు తెలిపింది.
- ఢిల్లీ-ఘజియాబాద్-మీరట్ మధ్య రీజినల్ రాపిడ్ ట్రాన్సిట్ సిస్టమ్(ఆర్ఆర్‌టీఎస్) కారిడార్‌ను ప్రధాని మోదీ ప్రారంభించారు.
- భారత ఎన్నికల సంఘం మాజీ ప్రధాన కమిషనర్, కేంద్ర మాజీ మంత్రి 86 ఏళ్ల మనోహర్ సింగ్ గిల్ కన్నుమూశారు.
- చార్‌ధామ్ యాత్రలో పాల్గొన్న వారిసంఖ్య 50లక్షలు దాటింది.
- తమ మతం ఆమోదించినప్పటికీ రెండో వివాహం చేసుకోవాలనుకునే ప్రతి ప్రభుత్వ ఉద్యోగి తప్పనిసరిగా ప్రభుత్వ అనుమతి తీసుకోవాలని అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ తెలిపారు. భార్య బతికుండగా ఉద్యోగులు రెండో వివాహం చేసుకోవడాన్ని ఇటీవల ప్రభుత్వం నిషేధించింది
- త్రిపుర గవర్నర్‌గా నల్లు ఇంద్రసేనారెడ్డి బాధ్యతలు స్వీకరించారు.
- దేశవ్యాప్తంగా అన్ని పాఠశాలల పాఠ్యపుస్తకాల్లో 'ఇండియా' అనే పదాన్ని 'భారత్'గా మార్చాలంటూ 'నేషనల్ కౌన్సిల్ ఫర్ ఎడ్యుకేషనల్ రిసెర్చ్ ఎన్‌సీఈఆర్‌టీ కమిటీ ప్రతిపాదించింది.
- దేశంలో జమిలి ఎన్నికల సాధ్యాసాధ్యాల పరిశీలనకు మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలో ఏర్పాటైన ఉన్నత స్థాయి కమిటీతో లా కమిషన్ భేటీ అయ్యింది.
- రాష్ట్ర అసెంబ్లీ పాస్ చేసిన బిల్లులను క్లియర్ చేయకపోవటంపై తమిళనాడు గవర్నర్ ఆర్ఎన్ రవిపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది.
- అయోధ్య రామమందిరంలో శ్రీరాముడి విగ్రహ ప్రతిష్ఠాపనకు ముహూర్తం ఖరారైంది. జనవరి 22న ప్రధాని నరేంద్ర మోదీ మృగశిర నక్షత్రంలో అభిజీత్ ముహూర్తంలో 12.20 గంటలకు రామ్‌లల్లాకు రాముడి విగ్రహానికి ప్రాణప్రతిష్ఠ చేయనున్నారు.
- ఆర్‌బీఐ మాజీ గవర్నర్ ఎస్.వెంకటరమణన్ కన్నుమూశారు.
- సూర్యుడి అధ్యయనంకోసం ప్రయోగించిన ఆదిత్య ఎల్1 శాటిలైట్‌లో ఉన్న ఆదిత్యసోలార్‌విండ్ పార్టికల్ ఎక్స్‌పరిమెంట్ పేలోడ్ సౌరగాలుల స్టడీని ప్రారంభించింది.
- ఒకసారి ఆమోదాన్ని నిలుపుదల చేసిన తర్వాత రాష్ట్ర అసెంబ్లీ రెండోసారి ఆమోదించిన బిల్లులను రాష్ట్రపతి ఆమోదానికి గవర్నర్ పంపలేరని సుప్రీం కోర్టు స్పష్టం చేసింది.
- ఉత్తరకాశీ టన్నెల్ రెస్క్యూ ఆపరేషన్‌లో 17రోజుల తర్వాత 41మంది కార్మికులను ఉత్తరకాశీలో కూలిన సిల్క్యారా సొరంగం నుంచి రక్షించారు.
- ఆమ్ ఆద్మీ పార్టీ సరికొత్త 'అంబేద్కర్ ఫెలోషిప్ ఫర్ పొలిటికల్ చేంజ్'ను ప్రారంభిస్తున్నట్టు ప్రకటించింది.
- దేశంలో గత ఐదేండ్లలో పాల ఉత్పత్తి 22.81 శాతం పెరిగింది, మొత్తం ఉత్పత్తిలో 15.72శాతంతో ఉత్తర ప్రదేశ్ మిగిలిన రాష్ట్రాల కన్నా ముందంజలో ఉంది.
- కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నడిచే ఆయుష్మాన్ భారత్ హెల్త్, వెల్‌నెస్ కేంద్రాల పేరును ఇక నుంచి ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌గా పిలుస్తారు.
- గోవాలో జరిగిన ఇంటర్నేషనల్ ఫిలిం ఫెస్టివల్ ఆఫ్ ఇండియా (ఐఎఫ్‌ఎఫ్‌ఐ) స్క్రీనింగ్‌కు యానిమేటెడ్ మూవీ 'ది లైట్' ఎంపికైంది.
- ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రిగా విష్ణు డియో సాయ్ ఎంపికయ్యారు. విష్ణుడియో సాయ్ గతంలో ఛత్తీస్‌గఢ్ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడిగా పనిచేశారు. ప్రధాని నరేంద్రమోదీ తొలిక్యాబినెట్‌లో కేంద్ర మంత్రిగా కూడా పనిచేశారు.
- బహుజన్ సమాజ్‌పార్టీ (బీఎస్పీ) అధ్యక్షురాలు, మాయావతి తన మేనల్లుడు ఆకాష్ ఆనంద్ తన రాజకీయ వారసుడని వెల్లడించారు.
- పార్లమెంట్‌లో ప్రశ్నలు అడిగేందుకు డబ్బులు తీసుకున్నారని ఆరోపణలు ఎదుర్కొంటున్న తృణ మూల్ కాంగ్రెస్ ఎంపీ మహువా మొయిత్రాపై బహిష్కరణ వేటు పడింది.
- మిజోరం అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించిన జోరం పీపుల్స్ మూవ్‌మెంట్ నాయకుడు లాల్‌దుహోమా సీఎంగా ప్రమాణ స్వీకారం చేశారు.
- చెరకు నుంచి ఇథనాల్ తయారీపై కేంద్రం నిషేధం విధించింది.
- ప్రపంచంలోని అత్యంత శక్తిమంతమైన 100 మంది మహిళల జాబితాలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వరుసగా ఐదోసారి చోటు దక్కించుకున్నారు.
- గుజరాత్‌లో అత్యంత ప్రజాదరణ పొందిన గార్బా నృత్యం యునెస్కో సాంస్కృతిక వారసత్వ సంపద జాబితాలో చోటు దక్కించుకుంది.
- అత్యంత సురక్షితమైన నగరంగా కోల్‌కతా వరుసగా మూడవసారి నిలిచింది.
- దేశంలోనే అతిపెద్ద సర్వేనౌక ఐఎన్ఎస్ సంధాయక్ భారత నౌకాదళంలో చేరింది.
- గుజరాత్ రాష్ట్రం ఈ ఏడాది కూడా లాకప్‌డెత్‌లలో మొదటిస్థానంలో నిలిచింది.
- వచ్చే ఏడాది జరుగనున్న జనగణన తర్వాతే మహిళా రిజర్వేషన్లు అమల్లోకి రానున్నాయని కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు.
- 'కాన్‌స్టిట్యూషన్: చెక్ అండ్ బ్యాలెన్సస్' పేరిట ఇటీవల నిర్వహించిన ఓసదస్సులో సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ ఆర్ఎఫ్ నారీమన్ గడిచిన ఏడాది కాలంలో జరిగిన నాలుగు కీలక పరిణామాలపై ఆందోళన వ్యక్తం చేశారు. అవి బీబీసీపై ఐటీ దాడులు, ఎన్నికల కమిషనర్ల నియామకాలను చేపట్టే త్రిసభ్య కమిటీ నుంచి సీజేఐ తొలగింపు, కేరళ గవర్నర్ ఆరిఫ్ మహమ్మద్ ఖాన్ పలు బిల్లులను తన దగ్గరే పెట్టుకోవటం, ఆర్టికల్ 370 రద్దు తీర్పు.
- రాజస్థాన్ నూతన ముఖ్యమంత్రిగా భజన్‌లాల్ శర్మ ప్రమాణస్వీకారం చేశారు.
- గుజరాత్‌లోని సూరత్ ఎయిర్‌పోర్టుకు అంతర్జాతీయ హోదా లభించింది.
- మహిళా ఉద్యోగుల నెలసరి దినాలు వేతనంతో కూడిన సెలవుగా ఇవ్వాలన్న ప్రతిపాదనను కేంద్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి స్మృతీ ఇరానీ వ్యతిరేకించారు.
- తమ రాష్ట్ర అంతర్గత విషయాల్లో జోక్యం చేసుకోవద్దని మణిపూర్ సీఎం బీరేన్ సింగ్ మిజోరం సీఎం లాల్‌దుహోమాకు సూచించారు.
- మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రిగా మోహన్‌యాదవ్, ఛత్తీస్‌గఢ్ సీఎంగా విష్ణుదేవ్‌సాయ్ ప్రమాణస్వీకారం చేశారు.
- జమ్మూ కాశ్మీర్ పునర్వ్యవస్థీకరణ (రెండవ సవరణ) బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలిపింది.
- టిబెటన్ ఆధ్యాత్మిక గురువు, 14వ దలైలామా టెన్జిన్ గ్యాట్సో 13 ఏళ్ల తర్వాత సిక్కింను సందర్శించారు.
- జమ్మూకశ్మీర్‌లో ఎన్నికల నిర్వహణకు చర్యలు చేపట్టాలని కేంద్ర ఎన్నికల సంఘాన్ని సుప్రీంకోర్టు ఆదేశించింది.
- రంజాన్ మాసంలో ముస్లింలు ఇచ్చే ఇఫ్తార్ విందుకు యునెస్కో (ఐక్యరాజ్యసమితి విద్య, శాస్త్రీయ, సాంస్కృతిక సంస్థ) గుర్తింపు లభించింది.
- బెంగుళూరుకు చెందిన మ్యూజిక్ కంపోజర్ రిక్కీ కేజ్ "డివైజ్ టైడ్స్" ఆల్బమ్‌కు గ్రామీ అవార్డు గెలుచుకోవటం ద్వారా 3వ సారి ఈ అవార్డు అందుకున్న వ్యక్తిగా రికార్డు నెలకొల్పాడు.
- ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనిఅల్బనోస్ భారత్‌లో పర్యటించారు.
- భారత్, అమెరికా, జపాన్, ఆస్ట్రేలియా దేశాలతో కూడిన చతుర్భుజ కూటమి విదేశాంగ మంత్రుల సమావేశం 2023 మార్చి3న న్యూఢిల్లీలో జరిగింది.
- వందే భారత్ రైలును నడిపిన మొదటి మహిళా లోకో పైలెట్‌గా సురేఖా యాదవ్ రికార్డు నెలకొల్పారు.
- తెలుగు చిత్రం ఆర్ఆర్ఆర్‌కు దాదాసాహెబ్ ఫాల్కే ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ అవార్డు లభించింది.
- పార్లమెంట్‌లో స్మోక్ బాంబుల అలజడికి ప్రధాన



సూత్రధారి లలిత్ ఝూను పోలీసులు అరెస్ట్ చేశారు
- మధ్యప్రదేశ్‌లోని నౌరదేహి, రాణి దుర్గావతి అభయారణ్యాలను కలిపి ఒకే టైగర్ రిజర్వ్‌గా ఏర్పాటు చేసారు.
- బీహార్‌లో రిజర్వేషన్లు 65%కు పెంచుతూ అసెంబ్లీ తీర్మానం ఆమోదించింది. ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు గల 10% కలిపితే మొత్తం రిజర్వేషన్లు 75% అవుతాయి.
- ప్రస్తుత ఆర్థికసంవత్సరంలో భారతవృద్ధి రేటు 6.4%గా ఎస్&పి గ్లోబల్ రేటింగ్ (అమెరికా) అంచనా వేసింది.
- అరుణాచల ప్రదేశ్‌లోని బ్రహ్మపుత్ర నదీ తీరంలో మ్యూజిక్ ఫ్రాగ్ అనే కొత్త జాతి కప్పను కనుగొన్నారు.
- జమ్ముకాశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి ఫరూఖ్ అబ్దుల్లా జీవిత చరిత్ర "ఫరూక్ ఆఫ్ కాశ్మీర్' ను అశ్వనీ భట్నాగర్, ఆర్‌సి గంజ్ సంకలనం చేసారు.
- సుధామూర్తి రాసిన చిన్న పిల్లల పుస్తకం 'కామన్ ఎట్ అన్‌కామన్'ను పెంగ్విన్ సంస్థ ప్రచురించింది.
- గవర్నర్‌పేట టు గవర్నర్స్ హౌస్ - ఎ హిక్స్ ఒడిస్సీ పుస్తకాన్ని పి.ఎన్. రామమోహనరావు తమిళనాడు మాజీ గవర్నర్ రాసారు.

## నోబెల్ బహుమతులు - 2023

| నోబెల్ ప్రైజ్ కేటగిరీ | విజేతలు | ప్రకటన తేదీ | ఎంపిక చేసే సంస్థ | ఎందుకు ప్రకటించారు |
|---|---|---|---|---|
| మెడిసిన్ | కటాలిన్ కారికో మరియు డ్రూ వైస్మాన్ | 2 అక్టోబర్ 2023 | కరోలిన్ మెడికల్ ఇన్స్టిట్యూట్, స్వీడన్ | COVID-19కి వ్యతిరేకంగా అత్యంత ప్రభావవంతమైన mRNA వ్యాక్సిన్‌ల అభివృద్ధి |
| భౌతికశాస్త్రం | పియరీ అగోస్టిని, ఫెరెన్క్ క్రౌజ్ మరియు అన్నే ఎల్' హ్యులియర్ | 3 అక్టోబర్ 2023 | రాయల్ స్వీడిష్ అకాడమీ ఆఫ్ సైన్సెస్, స్టాక్‌హోమ్ | అణువు, పరమాణువుల్లోని ఎలక్ట్రాన్స్ డైనమిక్స్‌లపై పరిశోధనలు, కాంతి తరంగాల ఆటోసెకండ్ పల్స్‌ను ఉత్పత్తి చేసే పద్ధతి అభివృద్ధి |
| రసాయన శాస్త్రం | మౌంగి బావెండి, లూయిస్ బ్రస్ మరియు అలెక్సీ ఎకిమోవ్ | 4 అక్టోబర్ 2023 | రాయల్ స్వీడిష్ అకాడమీ ఆఫ్ సైన్సెస్, స్టాక్‌హోమ్ | నానో టెక్నాలజీకి సంబంధించి 'క్వాంటం డాట్స్' ఆవిష్కరణ |
| సాహిత్యం | జోన్ ఒలావ్ ఫోస్సే | 5 అక్టోబర్ 2023 | స్వీడిష్ అకాడమీ, స్టాక్‌హోమ్ | నార్డిక్ దేశాల సాహిత్యంలో వినూత్న నాటకాలు, గద్య పద్య రచనలు |
| శాంతి | నర్గెస్ మొహమ్మది | 6 అక్టోబర్ 2023 | నార్వేజియన్ నోబెల్ ఇన్స్టిట్యూట్, ఓస్లో | ఇరాన్‌లో మహిళల అణిచివేతకు వ్యతిరేకంగా పోరాటం |
| ఆర్థిక శాస్త్రం | ప్రొఫెసర్ క్లాడియా గోల్డిన్ | 9 అక్టోబర్ 2023 | బ్యాంక్ ఆఫ్ స్వీడన్ | లేబర్ మార్కెట్‌లో మహిళా కార్మిక ఉత్పాదక శక్తిపై పరిశోధన |




- హైదరాబాద్‌లోని స్టార్ హాస్పటల్‌కు చెందిన కార్డియో థొరాసిక్ సర్జన్ డాక్టర్ లోకేశ్వరరావుకు ప్రతిష్ఠాత్మక డాక్టర్ యలవర్తి డాక్టర్ నాయుడమ్మ అవార్డు లభించింది.
- తెలంగాణ బీజేపీ చీఫ్‌గా కిషన్ రెడ్డిని నియమించారు.
- ఏపీ బీజేపీ రాష్ట్ర శాఖ అధ్యక్షురాలిగా దగ్గుబాటి పురందేశ్వరి నియమితులయ్యారు.
- కృష్ణా నదీజలాల వివాదాల పరిష్కార ట్రిబ్యునల్ గడువును 31 మార్చి 2024 వరకు పెంచుతూ కేంద్ర జలశక్తిశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. కృష్ణా జలాల పంపిణీ కోసం 2004లో బ్రిజేశ్‌కుమార్ ట్రిబ్‌నల్ ఏర్పాటు చేశారు.
- జనసేన అధినేత పవన్ కళ్యాణ్ వారాహి విజయ యాత్ర రెండో దశ షెడ్యూల్ ఏలూరు నుంచి ప్రారంభం కానుంది.
- నల్లమల పులుల కారిడార్‌ను శేషాచలానికి తరలించేందుకు ఏపీ అటవీ శాఖ ఏర్పాట్లు చేస్తున్నది. బద్వేలు మీదుగా పెద్ద పులులు శేషాచలం అడవిలో తిరిగేలా చర్యలు తీసుకోనున్నది
- తిరుమల శ్రీవారి ఆలయానికి అక్టోపస్ బలగాలు భద్రత కల్పించనున్నాయి.
- చాట్‌జీపీటీకి పోటీగా సెర్చింజన్ దిగ్గజం గూగుల్ తీసుకొచ్చిన 'బార్డ్' ఏఐ చాట్‌బోట్ సేవలు తెలుగులోనూ అందుబాటులోకి వచ్చాయి.
- భూస్వామ్య వ్యవస్థకు చిహ్నంగా ఉన్న వీఆర్‌ఏ వ్యవస్థను రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేసింది.
- ప్రముఖ కవి, రచయిత గంగాడి సుధీర్ రచించిన రెండవ పుస్తకం 'కవనం' కవితా సంపుటిని మంత్రి కేటీఆర్ ఆవిష్క రించారు.
- గత ఆర్థిక సంవత్సరం (2022 -23)లో తెలంగాణ రూ.3,08, 732 (ప్రస్తుత ధరల ప్రకారం) తలసరి ఆదాయంతో దేశంలోనే అగ్రస్థానంలో నిలిచినట్టు స్టాటిస్టిక్స్ అండ్ ప్రోగ్రామ్ ఇంప్లిమెంటేషన్ వెల్లడించింది.
- ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి గా జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్ ప్రమాణం చేశారు.
- కృష్ణా జిల్లా మచిలీపట్నం సమీపంలోని మంగినపూడి బీచ్‌కు అరుదైన బ్లూ ఫ్లాగ్ ట్యాగ్ దక్కింది. రాష్ట్రానికి చెందిన ఈ జాబితాలో రుషికొండ బీచ్ ఇప్పటికే ఉండగా తాజాగా మంగినిపూడి బీచ్ కూడా చేరింది.
- భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ఇస్రో ఒకే నెలలో రెండు ప్రయోగాలను విజయవంతంగా చేపట్టింది. ఈ నెల 14న చంద్రయాన్‌లో భాగంగా ఎల్‌వీఎం-3 (LVM-3) రాకెట్‌ను జాబిల్లిపైకి పంపించింది. తాజాగా పీఎస్‌ఎల్వీ సీ-56 రాకెట్‌ను సక్సెస్‌ఫుల్‌గా ప్రయోగించింది. ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీహరికోటలో ఉన్న షార్ నుంచి పీఎస్‌ఎల్వీ- సీ56 రాకెట్ నింగిలోకి దూసుకెళ్లింది. నాలుగు దశల్లో జరిగిన ఈ ప్రయోగం ద్వారా సింగ పూర్‌కు చెందిన 7 ఉపగ్రహాలను భూ కక్షలోకి ప్రవేశ పెట్టింది.
- ప్రజా ఉద్యమ కారుడు గద్దర్ మృతి చెందారు. తెలంగాణ ఉద్య మంలో కీలక పాత్ర పోషించిన గద్దర్ 1949లో మెదక్ జిల్లా తూ ప్రాన్‌లో జన్మించారు. ఆయన అసలు పేరు గుమ్మడి విఠల్ రావు. ఆయన మొదటి ఆల్బం పేరు గద్దర్. ఇదే ఆయన పేరుగా స్థిరపడింది.
- తిరుమల తిరుపతి దేవస్థానం కొత్త చైర్మన్‌గా భూమన కరుణాకర్‌రెడ్డిని ఎంపిక చేశారు.
- ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర రవాణా శాఖ డ్రైవింగ్ లైసెన్స్‌లు, రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్‌లకు డిజిటల్ కార్డుల జారీ విధానాన్ని ప్రారంభించింది.
- నిజామాబాద్ ఐటీ టవర్‌ను ఐటీ, పురపాలక, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ ప్రారంభించారు.
- తెలంగాణ రాష్ట్రంలో కొత్తగా 234 గ్రామ పంచాయతీలు ఏర్పాటయ్యాయి. వీటితో కలిపి గ్రామ పంచాయతీల సంఖ్య 13,003కు చేరింది.
- నిరుద్యోగుల కోసం రాష్ట్ర ప్రభుత్వం నిజామాబాద్‌లో నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్ సెంటర్(న్యాక్)ను ఏర్పాటు చేసింది
- తెలంగాణ ఆర్టీసీ 'గమ్యం' అనే పేరుతో బస్ ట్రాకింగ్ యాప్‌ను అందుబాటులోకి తెచ్చింది.
- తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ ఇంటర్ విద్యార్థులు స్టార్టప్‌లు తయారు చేసేందుకు బిజినెస్ ఇన్నోవేషన్ చాలెంజ్ కార్యక్రమాన్ని అమలు చేయనున్నది. దీనికి 'అంకురం' పేరును అధికారులు ఖరారు చేశారు. పాఠశాల విద్యలోని 6,7 తరగతుల విద్యార్థుల కోసం హ్యాపీనెస్ కరికులాన్ని అమలు చేయనున్నది. దీనికి 'చెలిమి' పేరును ఖరారు చేశారు.
- 2024 ఫిబ్రవరి 26 నుంచి 28 వరకు హైదరాబాద్‌లోబయో ఏషియా-2024 సదస్సు జరగనున్నది.
- వెంకట్ పూలబాల అనే రచయిత గతంలో 'భారతవర్ష' అనే పుస్తకాన్ని ఒక్క ఆంగ్ల పదం కూడా లేకుండా సుమారు రెండు లక్షలకు పైగా అన్ని తెలుగు పదాలతో, 1265 పేజీలతో కూడిన పుస్తకం కేవలం 8 నెలల్లో రాసి ప్రపంచ రికార్డ్ సాధించారు. పూల బాల వెంకట్ తాజాగా రాసిన ఇండియన్ సోనెటీర్ అనే ఆంగ్ల పద్య పుస్తకం రెండవసారి ప్రపంచ రికార్డు సాధించింది.
- ఏలూరు జిల్లా వేలేరుపాడు మండలం రుద్రంకోటలో సింధు నాగరికత కంటే వేల సంవత్సరాల క్రితమే ఆదిమానవులు నివసించినట్లు ఆధారాలు ఉన్నాయి.
- ఉబ్బస వ్యాధిగ్రస్థులకు చేప ప్రసాదం పంపిణీ చేసే బత్తిని హరినాథ్‌గౌడ్ అనారోగ్యంతో కన్నుమూశారు.
- దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ స్మారకంగా కేంద్రం 100 రూపాయల నాణాన్ని ఈ నెల 28న రాష్ట్రపతి భవన్‌లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము విడుదల చేస్తారు.
- హైదరాబాద్‌లోని పేదలకు ఒకేరోజు 11,700 డబుల్ బెడ్‌రూం ఇళ్లను కేసీఆర్ ప్రభుత్వం పంపిణీ చేసింది.
- తెలంగాణ శాసనమండలి కార్యాలయంలో జూలూరు గౌరీశంకర్ సంపాదకత్వంలో వెలువరించిన 'మణిపూర్ మంటలు' అన్న పుస్తకాన్ని వైస్ చైర్మన్ బండ ప్రకాశ్ ఆవిష్కరించారు.
- స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్ కేసులో ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిని సీఐడీ పోలీసులు అరెస్టు చేశారు.
- తెలంగాణ ఆర్టీసీని రాష్ట్ర ప్రభుత్వంలో విలీనం చేయటంతో టీఎస్ ఆర్టీసీలో పనిచేస్తున్న 43, 373 మంది ఉద్యోగులు, కార్మికులు ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తింపు పొందారు.
- ట్రాన్స్‌జండర్ లైలా తెలంగాణ ఎన్నికల కమిషన్ ఐకాన్‌గా నియమించబడింది.
- ప్రతిష్ఠాత్మక ఆసియా క్రీడల్లో మహిళల 100 మీటర్ల హర్డిల్స్‌లో జ్యోతి యర్రాజి రజత పతకం సాధించి ఈఘనత సాధించిన భారతదేశపు తొలి మహిళా అథ్లెట్‌గా రికార్డు సృష్టించింది.
- తెలంగాణ రాష్ట్రంలో 3.17 కోట్ల మంది ఓటర్లు ఉన్నట్టు ఎన్నికల సంఘం ప్రకటించింది. రాష్ట్రంలో 1,58,71,493 పురుషులు, 1,58,43, 339 మహిళా ఓటర్లు, 8.11లక్షల మంది 18, 19 ఏళ్ల వయసున్న ఓటర్లు ఉన్నారు.
- తెలంగాణలో జాతీయ పసుపు బోర్డు ఏర్పాటుకు కేంద్రం నోటిఫికేషన్ జారీ చేసింది.
- అంతర్జాతీయ మధ్యవర్తిత్వ కేంద్రం (ఐఏఎంసీ) హైదరాబాద్‌లో ఏర్పాటుచేయడం వివాదాల సత్వర పరిష్కారం దిశగా తీసుకున్న కీలక మైన ముందడుగుగా సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ హిమా కోహ్లీ అభిప్రాయపడ్డారు
- చైనాలోని హాంగ్‌జౌ వేదికగా సెప్టెంబరు 23న ప్రారంభమైన ఆసియాక్రీడలు అక్టోబరు 8న ముగిశాయి. వీటిలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన జ్యోతి సురేఖ ఆర్చరీలో మొత్తం 3 బంగారు పతకాలు సాధించి సంచలనం సృష్టించారు. తెలంగాణకు చెందిన బాక్సర్ నిఖత్‌జరీన్ బాక్సింగ్‌లో కాంస్యం సాధించగా, షూటింగ్‌లో ఈషా సింగ్ రజతంతో మెరిసింది. తిలక్‌వర్మ ఏషియన్ గేమ్స్ టీ20 క్రికెట్‌లో భారత్ స్వర్ణం సాధించడంలో కీలక పాత్ర పోషించాడు. హెప్టాథ్లాన్‌లో గురుకుల విద్యార్థిని అగసర నందిని కాంస్య పతకం సాధించింది. 100 మీటర్ల హార్డిల్స్‌లో జ్యోతి యర్రాజీ రజతం సాధించింది.
- అరుణోదయ కళాకారిణి విమలక్కకు సుద్దాల హనుమంతు- జానకమ్మ జాతీయ పురస్కారాన్ని ప్రదానం చేశారు.
- హైదరాబాద్ శివారుల్లో రాతియుగపు ఆనవాళ్లు కనిపించాయి. గుట్టల్లో మధ్య యుగానికి చెందిన చిత్రాలు ప్రత్యక్షమయ్యాయి. ఓఆర్ఆర్ దగ్గర ఉన్న మంచిరేవుల ఫారెస్ట్ ట్రెక్ పారు వెనుక గుట్టల్లో ఒక పెద్ద రాయిపై మధ్య రాతి యుగానికి చెందిన మూడు తాబేళ్ల చిత్రాలు, ఒక చేప బొమ్మ, ఒక రేఖా చిత్రం ఎరుపు రంగులో గీసి కనిపించాయి. పాము పడగ లాగ ఉన్న ఈ పెద్ద బండ రాయి మధ్య రాతి యుగపు మానవుల నివాసానికి అనువైన స్థలమని చరిత్ర కారులు తెలిపారు.






- గుంటూరు జిల్లాలోని మాచర్ల మండలం కొప్పునూరు శివారులోని గుండాల వద్ద నున్న వీరుల వాగు సమీపంలోని కాకతీయుల కాలం నాటి శిథిల వెంకటేశ్వరాలయం వద్ద శిలలపై శిలాయుగపు కాలంలో చిత్రించిన దుప్పి బొమ్మను కనుగొన్నారు. కొత్త రాతియుగంలో వాటిని చెక్కినట్లు గుర్తించారు.
- త్రిపుర గవర్నర్‌గా తెలంగాణ బీజేపీ సీనియర్ నేత నల్లు ఇంద్రసేనారెడ్డి నియమితులయ్యారు.
- రామజన్మ భూమి అయోధ్యలో ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తూన్న రామాలయం సముదాయంలో ప్రతిష్ఠించనున్న బాల రాముని విగ్రహాన్ని నంద్యాల జిల్లా ఆళ్లగడ్డలో తయారు చేయించారు. ఆళ్లగడ్డ నుంచి నంద్యాల, మహా నంది, ప్రకాశం జిల్లా గిద్దలూరు, మార్కాపురం, తెనాలి, విజయవాడ మీదుగా అయోధ్యకు తరలి స్తున్నారు.
- కేంద్ర ఆరోగ్య మంత్రిత్వశాఖ తాజాగా విడుదల చేసిన డీవీడీఎంఎస్ (డ్రగ్స్ అండ్ వ్యాక్సిన్ డిస్ట్రిబ్యూషన్ మేనేజ్‌మెంట్ సిస్టం) ర్యాంకింగ్‌లో తెలంగాణ దేశంలోనే రెండో స్థానంలో నిలిచింది. తెలంగాణ 69.26 సోర్ సాధించి రాజస్థాన్ తర్వాతి స్థానంలో నిలిచింది.
- హైదరాబాద్‌లోని సర్దార్ వల్లభాయ్ పటేల్ నేషనల్ పోలీస్ అకాడమీలో 75వ బ్యాచ్ ఐపీఎస్‌ల పాసింగ్ అవుట్ పరేడ్‌కి ముఖ్య అతిథిగా కేంద్రహోంశాఖ మంత్రి అమిత్‌షా హాజరయ్యారు.
- హైదరాబాద్ మింట్‌లో తయారైన ఎన్టీఆర్ స్మారక నాణేలు రెండున్నర నెలల్లో 25వేలు అమ్ముడుపోవడం దేశంలోనే సరికొత్త రికార్డని మింట్ చీఫ్ జనరల్ మేనేజర్ వీఎన్ఆర్ నాయుడు వెల్లడించారు.
- తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఘన విజయం సాధించింది.
- తెలంగాణలో రాష్ట్ర రెండో ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రిగా మల్లు భట్టి విక్రమార్క ప్రమాణ స్వీకారం చేశారు.
- ఆంధ్రప్రదేశ్ 2018-19 నుండి 2022-23 వరకు ప్రభుత్వ , ప్రైవేట్ రంగాలలో రూ.9,41,020 కోట్ల విలువైన కొత్త పెట్టుబడి ప్రాజెక్టులను ఆకర్షించింది. ఇందులో అత్యధికంగా 2022-23లో రూ.3,32, 186 కోట్ల ప్రాజెక్టులను ఆకర్షించింది.
- నాగార్జునసాగర్ డ్యామ్‌పై నవంబర్ 28కి ముందున్న రీతిలో యథాతథ స్థితిని కొనసాగించాలని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలకు కేంద్ర హోంశాఖ ఆదేశాలు జారీ చేసింది. ప్రాజెక్టు నిర్వహణను కృష్ణానదీ యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ)కి అప్పగించాలని సూచించింది.
- పార్లమెంట్ వేదికగా అమరావతే ఏపీ రాజధాని అని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది.
- ములుగులో సమ్మక్క-సారక్క ట్రైబల్ యూనివర్సిటీ ఏర్పాటుకు లోక్‌సభ ఆమోదం తెలిపింది.
- బీఆర్ఎస్ శాసనసభాపక్ష నేతగా, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ఎన్నికయ్యారు
- కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యా నికి నిర్దేశించిన మహా లక్ష్మి పథకం, ఆరోగ్యశ్రీ పరిమితిని రూ. 10 లక్ష లకు పెంచే మరో పథ కాన్ని ప్రారంభించారు.
- తెలంగాణ సహా 5 రాష్ట్రాల శాసనసభలకు ఇటీవల జరిగిన ఎన్నికల్లో మొత్తం 78 మంది మహిళలు ఎన్నికయ్యారు.
- హైదరాబాద్ సురక్షితమైన నగరంగా దేశంలోనే మూడో స్థానంలో నిలిచింది.
- ప్రకాశం జిల్లా మద్దిపాడు మండలం మల్లవరంలోని గుండ్లకమ్మ రిజర్వాయర్ రెండో గేటు కొట్టుకుపోయింది. ఏడాది క్రితం ఒక గేటు కొట్టుకుపోగా, ప్రస్తుతం తుఫానుతో మరో గేటు కొట్టుకుపోయింది
- నేవీ డే సందర్భంగా విశాఖ ఆర్కే బీచ్‌లో భారత నౌక దళ వాయు విభాగం విన్యాసాలు ఆకట్టుకున్నాయి.
- ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను కచ్చితంగా అమలు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు
- కశ్మీర్ వ్యాలీలో అరుదైన వన్య ప్రాణిగా గుర్తింపు ఉన్న రెడ్ స్టాగ్(హంగుల్) జింక లపై హైదరాబాద్‌లోని సెంటర్ ఫర్ సెల్యూలర్ అండ్ మాలిక్యులర్ బయాలజీ (సీసీఎంబీ) సంతానో త్పత్తిని పెంచేందుకు అధ్యయనం చేస్తోంది.
- ములుగు జిల్లా తాడ్వాయి మండలం మారుమూల అటవీ ప్రాంతంలో ఉన్న దేవునిగుట్టపై టఫోనీల (తేనెటీగల గూడులాంటి గుహలు)ను కనుగొన్నట్టు చరిత్ర పరిశోధకుడు రెడ్డి రత్నాకర్‌రెడ్డి తెలిపారు.
- వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్‌కుమార్ తెలంగాణ రాష్ట్ర శాసనసభకు నూతన స్పీకర్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.
- ప్రార్థనా స్థలాల వద్ద లింగ వివక్ష చూపరాదని, దేవుని ముందు స్త్రీ, పురుషులందరూ సమానమేనని మసీదుల్లోకి మహిళలను అనుమతించాలి తెలంగాణ రాష్ట్ర హైకోర్టు పేర్కొన్నది.
- ప్రజాదర్బార్‌ను ఇక నుంచి ప్రజావాణిగా పిలవాలని సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయం తీసుకున్నారు.
- సామాజిక పెన్షన్లను రూ.3వేలకు పెంచుతూ ఏపీ కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది.
- అదిలాబాద్ జిల్లా తాంసి మండలంలో నిర్మిస్తున్న చనాకా కొరాటా ప్రాజెక్టుకు కేంద్ర అటవీ పర్యావరణ శాఖ అనుమతులు మంజూరు చేసింది.
- ఏపీలో చిరువ్యాపారులకు రూ.10,000ల వడ్డీ లేని రుణాన్ని అందించేందుకు జగనన్న తోడు అనే పథకం ప్రారంభించారు.
- ఆంధ్రప్రదేశ్‌లో ఓటర్లసంఖ్య 3,99,84,868కు చేరింది. కర్నూలు జిల్లా మొదటిస్థానంలో ఉన్నది.
- 16వ ప్రపంచ ఆరోగ్య సదస్సు జవరి 6నుండి 8 వరకు విశాఖ పట్నంలో నిర్వహించారు.
- ప్రపంచ పెట్టుబడుల సదస్సును మార్చి 3,4 తేదీలలో విశాఖ పట్నంలో నిర్వహించారు.
- ఈఆర్థిక సంవత్సరం తొలి అర్ధభాగంలో ఎఫ్‌డిఐలను ఆకర్షించటంలో తెలంగాణా 6వ, ఆంధ్రప్రదేశ్ 11వ స్థానంలో ఉన్నాయి. మహారాష్ట్ర తొలిస్థానంలో ఉన్నది.

# వీక్లీ రౌండప్

## అంతర్జాతీయం

**డిసెంబర్ 18- 24**

- జైలు శిక్ష అనుభవిస్తున్న మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో మూడు పార్లమెంట్ నియోజకవర్గాల నుంచి బరిలోకి దిగనున్నారు.
- అమెరికా మాజీ అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్‌ను కొల రాడో కోర్టు ఎన్నికలకు అనర్హుడిగా ప్రకటించింది.
- కృత్రిమ మేధ (ఏఐ) రంగంలో సంచలనాలకు కేంద్రమైన చాట్‌జీపీటీకి పోటీగా సెర్చింజన్ గూగుల్ కొత్తగా 'గూగుల్ జెమిని' పేరిట అడ్వాన్స్‌డ్ ఏఐ మోడల్ చాట్‌బోట్‌ను
- హెచ్1బీ వీసాదారులు అమెరికాలోనే తమ వీసాను రెన్యువల్ చేసుకునే పైలట్ ప్రాజెక్టును వచ్చే ఏడాది జనవరి 29న ప్రారంభించనున్నట్టు అమెరికా వెల్లడించింది.
- కాలిఫోర్నియాలోని స్వామి నారాయణ్ ఆలయంపై జరిగిన దాడిని అమెరికా విదేశాంగ శాఖ తీవ్రంగా ఖండించింది.
- రష్యా కిరాయి సైన్యం వాగ్నర్ గ్రూపు చీఫ్ యెవ్‌జెనీ ప్రిగోజిన్ చనిపోయింది ప్రమాదంలో కాదని.. ఆయన ప్రయాణిస్తున్న విమానానికి బాంబు పెట్టి హత్య చేశారని, ఇదంతా పుతిన్ ఆదేశాలతోనే జరిగిందని వాల్‌స్ట్రీట్ జర్నల్ సంచలన కథనం వెలువరించింది
- విజయవంతంగా చంద్రయాన్-3 మిషన్‌ను చేపట్టినందుకు గాను హుసావిక్ నగరంలోని ఎక్స్‌ప్లోరేషన్ మ్యూజియం 'లీఫ్ ఎరిక్సన్ లూనార్ ప్రైజ్-2023'ను ప్రకటించింది.
- టెస్ట్ క్రికెట్ చరిత్రలో భారత మహిళల క్రికెట్ జట్టు అద్భుత విజయం సాధించింది. ముంబైలోని వాంఖడే స్టేడియం వేదికగా ఆసీస్‌తో జరిగిన ఏకైక టెస్టులో టీమిండియా 8 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. టెస్టుల్లో ఆసీస్‌పై భారత్ గెలవడం 50 ఏళ్ల తర్వాత ఇదే మొదటిసారి. స్నేహ రానా ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్‌గా ఎంపికైంది.

## జాతీయం

**డిసెంబర్ 18- 24**

- వచ్చే ఏడాది జనవరి 26న జరిగే గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ ముఖ్య అతిథిగా హాజరు కానున్నారు.
- ప్రెస్ అండ్ రిజిస్ట్రేషన్ ఆఫ్ పీరియాడికల్స్ బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలిపింది. బ్రిటీష్ కాలం నాటి ప్రెస్, రిజిస్ట్రేషన్ చట్టాన్ని రద్దు చేసింది. కొత్త బిల్లు ప్రకారం విదేశీ పత్రికలకు చెందిన ఫాసిమైల్ ఎడిషన్లను ఇండియాలో ప్రింట్ చేసుకునే అవకాశాలు ఉన్నాయి.
- నాలుగేండ్ల లోపు పిల్లల్లో జలుబు నివారణ కోసం ఫిక్స్‌డ్ డోస్ కాంబినేషన్(ఎఫ్‌డీసీ)తో తయారయ్యే మందుల వినియోగాన్ని కేంద్ర ఔషధ ప్రమాణాల నియంత్రణ సంస్థ నిషేధించింది
- రైల్వే,మెట్రో స్టేషన్లు, క్రూయిజ్‌లలో మద్యం అమ్మకాలు చేపట్టాలని ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించింది.
- తలసేమియా, హిమోఫిలియా, సికిల్ సెల్ వంటి రోగాలున్నవారు అంగవైకల్యం గల వ్యక్తుల క్యాటగిరీ కింద ప్రభుత్వోద్యోగాల్లో రిజర్వేషన్లకు అర్హులు కాదని కేంద్రం ప్రకటించింది.
- బ్రిజ్ భూషణ్ సన్నిహితుడు సంజయ్ సింగ్ రెజ్లింగ్ సమాఖ్య అధ్యక్షుడయ్యారు. తరువాత కేంద్ర క్రీడా శాఖ రెజ్లింగ్ సమాఖ్య ను సస్పెండ్ చేసింది.
- ఎన్నికల సంఘం అధికారుల నియామకంపై కొత్త బిల్లును లోక్‌సభలో ఆమోదించారు. ఆ బిల్లు ప్రకారం నూతన చీఫ్ ఎన్నికల కమీషనర్, ఎన్నికల కమీషనర్లను నియమించనున్నారు.
- పార్లమెంట్ భద్రతా అంశం ఢిల్లీ పోలీసులకు బదులుగా ఇక నుంచి సీఐఎస్ఎఫ్ చూసుకుంటుంది.
- భారత్ అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన చంద్రయాన్-3 మిషన్‌లో 'సాఫ్ట్ ల్యాండింగ్' వీడియో ఈఏడాది యూట్యూబ్‌లో అత్యధిక మంది వీక్షించిన వీడియోగా రికార్డ్ సాధించింది.
- దేశవ్యాప్తంగా10 రాష్ట్రాలు సీబీఐకి 'జనరల్ కన్సెంట్ (సాధారణ సమ్మతి)'ని ఉపసంహరించుకున్నాయని కేంద్రం వెల్లడించింది. ఈ రాష్ట్రాల జాబితాలో తమిళనాడు, తెలంగాణ, పంజాబ్, జార్కండ్, కేరళ, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, పశ్చిమ బెంగాల్, మిజోరం, మేఘాలయ ఉన్నాయి.
- ఇండియా కూటమి తరపున ప్రధాని అభ్యర్థిగా మల్లి ఖార్జున్ ఖర్గేను ప్రపోజ్ చేసినట్లు మమతా బెనర్జీ తెలిపారు.
- హిజాబ్‌పై నిషేధాన్ని ఎత్తివేస్తున్నట్లు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ప్రకటించారు. తరువాత దీనిని ఖండించారు. బీజేపీ ప్రభుత్వ హయాంలో మాజీ సీఎం బసవరాజు బొమ్మై హిజాబ్ ధరించడంపై నిషేధం విధించారు. ఇస్లాం మతపరంగా తప్పనిసరిగా హిజాబ్ ధరించాలన్న నియమం ఏం లేదని కర్ణాటక హైకోర్టు అభిప్రాయపడింది. విద్యాసంస్థల్లో ఏక రూప దుస్తులు ధరించాలని కోర్టు పేర్కొంది.
- ఛత్తీస్‌గఢ్ అసెంబ్లీ స్పీకర్‌గా మాజీ ముఖ్యమంత్రి రమణ్ సింగ్ నియామకమయ్యారు.
- కొత్త వందేభారత్ రైలు వైట్ అండ్ బ్లూ కలర్‌లోనే రూపొందించారు.
- తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ కొత్త పథకాన్ని ప్రారంభించారు. 'మక్కలుదన్ ముతల్వార్' స్కీమ్ ద్వారా ప్రజల ఫిర్యాదులు 30 రోజుల్లో పరిష్కరిస్తామని తెలిపారు.







## రాష్ట్రీయం

**డిసెంబర్ 18- 24**

- ప్రముఖ తెలుగు రచయిత తల్లవజ్ఝల పతంజలి శాస్త్రికి కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం లభించింది.
- సీబీఐ మాజీ జాయింట్ డైరెక్టర్ లక్ష్మీ నారాయణ జై భారత్ నేషనల్ పార్టీని ఏర్పాటుచేస్తున్నట్టు తెలిపారు.
- నేషనల్ ఎన్విరాన్‌మెంటల్ సైన్స్ అకాడమీ (ఎన్‌సీఆర్ఐ) సైంటిస్ట్ ఆఫ్ ది ఇయర్ అవార్డు-2023 ఫారెస్ట్ కాలేజ్, రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ షాలినికి దక్కింది
- సిద్దిపేట-ఎల్కతుర్తి ఎన్‌హెచ్‌కు మాజీ ప్రధాని పీవీ నరసింహారావు జాతీయ రహదారిగా నామకరణం చేస్తామని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.



# విద్య, ఉద్యోగ సమాచారం

**ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీల్లో లెక్చరర్ పోస్టుల భర్తీ**

ఏపీ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీల్లో లెక్చరర్ (ఇంజినీరింగ్, నాన్ ఇంజినీరింగ్) ఖాళీల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. మొత్తం 99 ఖాళీలను భర్తీ చేయనుంది.

ఇంజనీరింగ్/ టెక్నాలజీ/ టెక్స్‌టైల్‌లోని సంబంధిత బ్రాంచిలో బీఈ, బీటెక్, బీఫార్మసీ, పీజీ డిగ్రీలో ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులైన వారు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు. కమర్షియల్ అండ్ కంప్యూటర్ ప్రాక్టీస్ విభాగానికి పీజీతో పాటు ఇంగ్లిష్ టైప్‌రైటింగ్ హయ్యర్ గ్రేడ్, షార్ట్‌హ్యాండ్ హయ్యర్ గ్రేడ్ ఉత్తీర్ణులై ఉండాలి. అభ్యర్థుల వయోపరిమితి జులై 01, 2023 నాటికి 18 నుంచి 42 ఏళ్ల మధ్య ఉండాలి. ఆసక్తి కలిగిన వారు ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవచ్చు.

**ముఖ్యమైన తేదీలు..**

ఆన్‌లైన్ దరఖాస్తు ప్రారంభ తేదీ: జనవరి 29, 2024
ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరి తేదీ: ఫిబ్రవరి 18, 2024
రాత పరీక్ష తేదీ: ఏప్రిల్/ మే నెలల్లో 2024.

**సివిల్ సర్వీసెస్-2023 ఇంటర్వ్యూ షెడ్యూల్**

సివిల్ సర్వీసెస్-2023 ఇంటర్వ్యూలకు షెడ్యూల్ విడుదలైంది. 2024 జనవరి 2 నుంచి ఫిబ్రవరి 16 వరకు పర్సనల్ ఇంటర్వ్యూలను నిర్వహించనున్నట్టు యూపీఎస్సీ ప్రకటించింది. అభ్యర్థుల రోల్ నంబర్, ఇంటర్వ్యూ తేదీతో ప్రత్యేక షెడ్యూల్‌ను రూపొందించింది. ఈ ఇంటర్వ్యూలకు మొత్తం 2,844 మంది అర్హత సాధించగా.. తొలుత 1,026 మంది అభ్యర్థులకు ఇంటర్వ్యూ షెడ్యూల్‌ను విడుదల చేసింది. మిగతా 1,818 అభ్యర్థుల షెడ్యూల్‌ను తర్వాత విడుదల చేయనున్నట్టు యూపీఎస్సీ పేర్కొన్నది. తొలి విడతలో ఇంటర్వ్యూకు హాజరయ్యేవారి ఈ-కాల్ లెటర్లను త్వరలో వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచనున్నట్టు తెలిపింది. ఈ ఏడాది మే నెలలో నిర్వహించిన సివిల్స్ ప్రాథమిక పరీక్షకు దేశవ్యాప్తంగా దాదాపు 5.5 లక్షల మంది హాజరయ్యారు. వారిలో 14,624 మంది ప్రధాన పరీక్షలకు అర్హత సాధించారు. వారికి సెప్టెంబరు 15 నుంచి 24 వరకు మెయిన్ పరీక్షలు నిర్వహించి ఈ నెల 8న ఫలితాలు విడుదల చేసిన యూపీఎస్సీ.. తాజాగా ఇంటర్వ్యూలకు షెడ్యూల్‌ను ఖరారు చేసింది. ఈ ఇంటర్వ్యూలకు ఏపీ, తెలంగాణ నుంచి దాదాపు 90 మంది అభ్యర్థులు అర్హత సాధించినట్టు అంచనా.

**ఐడీబీఐ బ్యాంక్ ఎగ్జిక్యూటివ్ పోస్టుల అడ్మిట్ కార్డులు**

ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఐడీబీఐ బ్యాంక్ లిమిటెడ్) జేఏఎం, ఎగ్జిక్యూటివ్ పోస్టులు రాత పరీక్షకు సంబంధించిన అడ్మిట్ కార్డులు విడుదల య్యాయి. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు రిజిస్ట్రేషన్ నంబర్, పుట్టిన తేదీ వివరాలు నమోదు చేసి అధికారిక వెబ్‌సైట్ నుంచి అడ్మిట్ కార్డు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. దేశ వ్యాప్తంగా ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాల్లో జేఏఎం పోస్టులకు డిసెంబర్ 31న పరీక్ష జరగనుంది. ఇక ఎగ్జిక్యూటివ్ పోస్టులకు డిసెంబర్ 30న రాత పరీక్ష జరుగుతుంది. ఈ రెండు పరీక్షలు ఆన్‌లైన్ విధానంలోనే జరుగుతాయి. ఆన్‌లైన్ టెస్ట్, డాక్యుమెంట్ వెరిఫికేషన్, ప్రీ రిక్రూట్‌మెంట్ మెడికల్ టెస్ట్ ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేస్తారు. ఈ నోటిఫికేషన్ ద్వారా మొత్తం 800 జూనియర్ అసిస్టెంట్ మేనేజర్ (జేఏఎం), 1300 ఎగ్జి క్యూటివ్ (సేల్స్ అండ్ ఆపరేషన్స్) పోస్టులను భర్తీ చేయనున్నారు

**ఏపీ ఎస్సై ఉద్యోగాలకు ఎంపిక జాబితా విడుదల**

ఆంధ్రప్రదేశ్ ఎస్సై ఉద్యోగాలకు ఎంపికైన వారి జాబితాను పోలీసు నియామక మండలి డిసెంబరు21న విడుదల చేసింది. సివిల్ ఎస్సై ఉద్యోగాలకు మొత్తం 315 పోస్టులకు అభ్యర్థులు ఎంపిక అయ్యారు. వారిలో 102 మంది మహిళలున్నారు. ఆర్ఎస్సై విభాగంలోని 96 పోస్టులకు కూడా ఎంపికైన అభ్యర్థుల వివరాలను విడుదల చేసింది. ఎంపికైన వారి హాల్‌టికెట్ నంబర్లు, కేటగిరీల వారీగా కటాఫ్ మార్కులు, జోన్ల వారీగా ఎంపిక జాబితాను వెబ్‌సైట్‌లో బోర్డు అందుబాటులో ఉంచింది.

**జవహర్ నవోదయ విద్యాలయాల్లో ఆరో తరగతి ప్రవేశ పరీక్ష హాల్ టికెట్లు**

జవహర్ నవోదయ విద్యాలయాల్లో 2024-25 విద్యా సంవత్సరానికి గానూ ఆరో తరగతి ప్రవేశ పరీక్ష హాల్ టికెట్లు విడుదలయ్యాయి. ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు అధికారిక వెబ్‌సైట్ నుంచి హాల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. దేశ వ్యాప్తంగా ఉన్న పలు పరీక్ష కేంద్రాల్లో జనవరి 20న ఎంపిక పరీక్ష 2024కు ఏర్పాట్లు చేస్తున్నారు. జేఎన్‌వీల్లో 6వ తరగతి సీట్ల భర్తీకి జూన్ నుంచి ఆగస్టు వరకు దరఖాస్తులు చేసుకున్నారు. విద్యార్థి రిజిస్ట్రేషన్ నంబర్, పుట్టిన తేదీ వివరాలతో పాటు క్యాప్చా కోడ్‌ను ఎంటర్ చేసి వెబ్‌సైట్ నుంచి హాల్ టికెట్‌ను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

**ఆర్‌బీఐ అసిస్టెంట్ మెయిన్స్ అడ్మిట్‌కార్డులు విడుదల..**

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో అసిస్టెంట్ ఉద్యోగాల భర్తీకి సంబంధించి మెయిన్ రాత పరీక్షల అడ్మిట్ కార్డులు విడుదలయ్యాయి. ఆర్బీఐ ప్రిలిమినరీ పరీక్ష నవంబర్ 18, 19 తేదీల్లో జరిగిన విషయం తెలిసిందే. ఈ పరీక్షకు సంబంధించిన ఫలితాలు వెల్లడయ్యాయి. ప్రిలిమ్స్‌లో ఉత్తీర్ణులైన అభ్యర్థులు డిసెంబర్ 31న నిర్వహించే మెయిన్స్ పరీక్షకు హాజరు కావచ్చు. కాగా ఈ నోటిఫికేషన్ కింద దేశవ్యాప్తంగా ఉన్న వివిధ ఆర్‌బీఐ శాఖల్లో 450 అసిస్టెంట్ పోస్టుల భర్తీ చేయనున్నారు

## UPSC NDA NA - 2024

నేషనల్ డిఫెన్స్ అకాడమీ 2024 నోటిఫికేషన్ విడుదలైంది. మొత్తం 400 పోస్టులున్నాయి.

**విద్యార్హతలు:** ఆర్మీ వింగ్ పోస్టులకు దరఖాస్తు చేసుకునే వారు ఏదైనా గ్రూపులో ఇంటర్ ఉత్తీర్ణులై ఉండాలి. ఎయిర్ ఫోర్స్, నేవీ పోస్టులకు 10+2 క్యాడెట్ ఎంట్రీ స్కీమ్ (ఇండియన్ నేవల్ అకాడమీ) ద్వారా దరఖాస్తు చేయాలనుకుంటే ఫిజిక్స్, మ్యాథ్స్ సబ్జెక్టులతో ఇంటర్ లేదా తత్సమాన కోర్సు ఉత్తీర్ణులై ఉండాలి. దీంతోపాటు నిర్దిష్ట శారీరక ప్రమాణాలు ఉండాలి. ఎన్ఏ (10+2 క్యాడెట్ ఎంట్రీ స్కీమ్) కోర్సులకు కేవలం పురుషులు మాత్రమే అర్హులు. ప్రస్తుతం ఇంటర్ సెకండియర్ చదువుతున్న వారు కూడా అప్లయ్ చేసుకోవచ్చు.

**దరఖాస్తు విధానం:** దరఖాస్తులను ఆన్‌లైన్‌లో పంపాలి.

**వయసు:** అభ్యర్థులు 2 జులై, 2005కి ముందు, 1 జులై, 2008కి తర్వాత పుట్టి ఉండకూడదు.

**ఎంపిక విధానం:** రాత పరీక్ష, ఇంటెలిజెన్స్ - పర్సనాలిటీ టెస్ట్, ఎస్ఎస్‌బీ టెస్ట్/ఇంటర్వ్యూ, మెడికల్ టెస్టు తదితరాల ఆధారంగా ఎంపిక ప్రక్రియ నిర్వహిస్తారు.

**దరఖాస్తుకు చివరి తేదీ:** జనవరి 9, 2024

**ఆన్‌లైన్ రాత పరీక్ష:** ఏప్రిల్ 21, 2024

**తెలుగు రాష్ట్రాల్లో పరీక్ష కేంద్రాలు:**

అనంతపూర్, హైదరాబాద్, తిరుపతి, విజయవాడ, విశాఖపట్నం, వరంగల్.

పూర్తి వివరాలకు వెబ్‌సైట్: https://upsc.gov.in

## UPSC CDS - 2024

కంబైన్డ్ డిఫెన్స్ అకాడమి 2024 నోటిఫికేషన్ విడుదలైంది. మొత్తం 457 పోస్టులున్నాయి.

**ఎంపిక విధానం:** రాత పరీక్ష, ఇంటర్వ్యూ, మెడికల్ టెస్టు ఆధారంగా ఎంపిక ప్రక్రియ నిర్వహిస్తారు.

**దరఖాస్తుకు చివరి తేదీ:** జనవరి 9, 2024

**ఆన్‌లైన్ రాత పరీక్ష:** ఏప్రిల్ 21, 2024

పూర్తి వివరాలకు వెబ్‌సైట్: https://upsc.gov.in